

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
శుక్రవారం 27 జూన్ 2025 9 పేజీలు



### జీజీహెచ్, మెడికల్ కళాశాలలను సందర్శించిన

# కలెక్టర్, హెల్త్ డైరెక్టర్

## - అందుబాటులో ఉన్న సదుపాయాల పరిశీలన

## - వైద్య విభాగాల అధిపతులతో సమీక్ష

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వైద్య కళాశాలలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ గురువారం సందర్శించారు. వివిధ విభాగాలను సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ఆసుపత్రిలో ఐ.సీ.యు, ఆర్.ఐ.సీ.యు, ల్యాబ్, బ్లడ్ బ్యాంకు, టీ.హబ్ తదితర వాటిని తనిఖీ చేశారు. వైద్య కళాశాలలో ఫిజియాలజి, అనాటమీ, హెమటాలజి ల్యాబులు, లైబ్రరీ, లెక్చర్ హాల్ ఇతర విభాగాలను సందర్శించారు. అనంతరం జీజీ హెచ్ సూపరింటెండెంట్ ఛాంబర్లో ఆయా విభాగాల అధిపతులతో సమావేశమై అన్ని అంశాలపై కూలంకషంగా చర్చించారు. ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఇంకనూ కొత్తగా సమకూర్చాల్సిన సదుపాయాలు తదితర వాటి గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) మార్గదర్శకాలకు అనుగుణంగా సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు కొత్తగా ఏయే సదుపాయాలు, వైద్య పరికరాలు, యంత్రాలు అవసరం అన్నది గుర్తిస్తూ సమగ్ర నివేదిక సమర్పించాలని (మిగతా 2లో)




### సలాబత్‌పూర్ రవాణా శాఖకార్యాలయంపై

# ఏసీబీ దాడులు

## - ఇద్దరు ప్రైవేట్ వ్యక్తులను అదుపులోకి

## - నగదు స్వాధీనం.. ఇద్దరి అధికారులపై విచారణ..?

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్రానికి సరిహద్దు ప్రాంతమైన జుక్కల్ నియోజకవర్గం, మద్నూర్ శివారు లోని చెక్‌పోస్ట్‌లో ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సలబత్పూర్ రవాణా శాఖ కార్యాలయంలో ఏసీబీ అధికారులు మెరుపు దాడి చేశారు. లారీల వద్ద నుంచి అక్రమంగా 92,000/- వసూలు చేసినట్లు ఏసీబీ అధికారుల విచారణలో తేలింది. దీంట్లో ఇద్దరు ప్రైవేట్ వ్యక్తులను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. రవాణా శాఖ అధికారులు విచారణ జరుపుతున్నారు. అంతర్ రాష్ట్ర రవాణా శాఖ కార్యాలయంలో భారీ ఎత్తున అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నట్లు, ఏసీబీ డీఎస్పీ రాజశేఖర్ గౌడ్ (మిగతా 2లో)



# డ్రగ్స్ రహిత సమాజానికి యువత ఉద్యమించాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్




**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**
యువత చెడు మార్గాల పట్ల ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు పర్యవేక్షించాలి మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.చెడు అలవాట్ల వైపు ఆలోచన వస్తే తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలి అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు.డ్రగ్స్ వాడము, ఇతరులను వాడనీయము. సమాచారం తెలిస్తే 1908 సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. అంతర్జాతీయ (మిగతా 2లో)

### కేంద్ర హెూంమంత్రి పర్యటన ఏర్పాట్లపై

# కలెక్టర్, సీ.పీ సమీక్ష

2లో

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



### గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాకు

# ప్రతి ఒక్కరూ సహకరించాలి

- మాదకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత
- డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం
- మత్తు చేస్తుంది జీవితాన్ని చిత్తు
- ముఖ్యంగా యువత ఆనందం కొరకు అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దు
- నిజామాబాద్ కమిషనర్ పి.సాయి చైతన్య

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**
యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల సందర్భంగా నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, IPS స్కూల్ విద్యార్థిని విద్యార్థులతో పాత కలెక్టర్ కార్యాలయం నుండి రాజీవ్ గాంధీ ఆడిటరియం వరకు ర్యాలీ నిర్వహించి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, IPS మాట్లాడుతూ యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల సందర్భంగా నిజామాబాదు విద్యార్థిని విద్యార్థులకు, ప్రజలకు యువకులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు (మిగతా 2లో)



# డ్రగ్స్ రహిత సమాజానికి యువత ఉద్యమించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ , జిల్లా sp రాజేష్ చంద్ర కామారెడ్డి జిల్లా ఉన్నత అధికారులు అందరూ , వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు, పుర ప్రముఖులు ర్యాలీ లో పాల్గొన్నారు.డ్రగ్స్ రహిత సమాజానికి యువత ఉద్యమించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ హితవు పలికారు.గురువారం జిల్లా సంక్షేమ శాఖ, పోలీస్, మద్య నిషేధ మరియు ఆబ్కారీ శాఖ సమన్వయంతో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ , జిల్లా జడ్జి వరప్రసాద్ సివిల్ జడ్జి శ్రీమతి నగరాని , అదనపు %ంజూ% నరసింహ రెడ్డి, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి , జిల్లా మద్య నిషేద మరియు ఆబ్కారీ అధికారి బి. హనుమంతరావు, జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల , కామారెడ్డి %తీసశీ% వీణ, కామారెడ్డి %ఎవశీ% రాజు, కామరేడ్డి తాసిల్దార్ జనార్దన్ జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, తో కలిసి %జూ×% చర్చి నుం డి కళాభారతి ఆడిటోరియం వరకు ర్యాలి నిర్వహించడం జరిగింది. విద్యార్థులు, అంగన్వాడి టీచర్లు, పోలిస్ సిబ్బంది ఆశా వర్కర్లు, మహిళలు, ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పాల్గొనగా %జూ×% చర్చి నుండి కళాభారతి ఆడిటోరియం వరకు డ్రగ్స్ వ్యతిరేక నినాదాలు చేశారు. అనంతరం ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ఉత్సాహభరితంగా కొనసాగింది. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లిదండ్రులు, మన కుటుంబీకులు పొందే దుఃఖం అధికంగా ఉంటుందని, చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండాలని తెలిపారు. నేటి యువత రేపటి భావి భారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. యువత డ్రగ్స్ తో పాటు, గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచనా విధానం ఆలోచన శక్తి నశిస్తాయని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం, క్రమశిక్షణ చాలా కీలకమని, వీటిని ఎట్టి పరిస్థితులలో కోల్పోవద్దని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తాము కష్టాలు పడుతూ పిల్లలకు మంచి సౌకర్యాలు కల్పిస్తారని, వాటిని ఎట్టి పరిస్థితుల్లో దుర్వినియోగం చేసుకోవద్దని, మనం చెడు అలవాట్లకు గురైతే తల్లిదండ్రులు పడే క్షోభ వర్ణనాతీతమని, ఇది గుర్తుంచుకొని యువత మెలగాలని అదనపు కలెక్టర్ హితవు పలికారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మత్తు పదార్థాలు సేవించడం వల్ల మనుషులు విచక్షణ కోల్పోయి అనేక నేరాలు చేస్తున్నారని , అనేక కేసులు మత్తు పదార్థాల వలన నమోదు అవుతున్నాయని తెలిపారు.. నేటి యువతరం డ్రగ్స్ వాడడం, ఇతరులను వాడనీయం, అనే నానుడితో ముందుకు పోతూ మత్తు పదార్థాలు సేవించిన వారి వివరాలు తెలిస్తే 1908 సమాచారం అందించాలని , సైబర్ నేరాలు అరికట్టేందుకు (1930) సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా యువతకు పలు సూచనలు సలహాలు అందించారు.ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి వరప్రసాద్ మాట్లాడుతూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు ఎవరైనా మత్తు పదార్థాలు సేవిస్తే మా దృష్టికి తీసుకునిరావలని,సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగాఉంచుతామన్నారు ,అలాగే టోల్ ఫ్రీ నెంబర్,1908, 1933,1446, లకు కాల్ చేసి సమాచారం ఇవ్వమని పేర్కొన్నారు. తదనంతరం గెలుపొందిన విజేతలకు కలెక్టర్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు,జిల్లా సంక్షేమ శాఖ అధికారులు విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హెూంమంత్రి పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్, సీ.పీ సమీక్ష

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా నెలకొల్పిన జాతీయ పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఈ నెల 29 కేంద్ర హెూంమంత్రి అమిత్ షా విచ్చేస్తున్న సందర్భంగా ఆయన పర్యటన ఏర్పాట్లపై గురువారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య జిల్లా అధికారు లతో సమీక్ష జరిపారు. ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కేంద్ర మంత్రి అమిత్ షా హాజరు అవుతుండడంతో, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని హెలిప్యాడ్ ను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బీ అధికా రులకు సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కేంద్ర హెూం మంత్రి పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భద్రతా పరంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టాలని సీ.పీ సాయి చైతన్య పోలీసు అధికారులకు సూచించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ పోలీసుల ఆధ్వర్యంలో 2 కె రన్ ..

### - మత్తు పదార్థాల నివారణకు చర్యలు

### - ఎసిపి వెంకటేశ్వర రెడ్డి

**ఆర్మూర్ ప్రతినిధి సూర్య**



డ్రగ్స్ అక్రమ రవాణాకు పాల్పడితే కఠినంగా వ్యవహరి స్తామని ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్‌లో గురువారం పోలీసుల ఆధ్వర్యంలో 2 కే రన్ నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి మామిడిపల్లి వరకు పోలీసులు ఐసిడిఎస్ సిబ్బంది ఆశ వర్కర్లు, మున్సిపల్ ఆర్టీవో సిబ్బంది, కళాశాల పాఠశాలల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. మత్తు పదార్థాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆర్మూర్ ఎసిపి సూచించారు. డ్రగ్స్ బారిన పడితే భవిష్యత్తును కోల్పోయే ప్రమాదం ఉంటుందని అన్నారు. ప్రస్తుతం నేరాలకు పాల్పడుతున్న వారు మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారే కావడం విశేషం అన్నారు. డ్రగ్స్ బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త పడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డ్రగ్స్ విక్రయాలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతున్నట్లు చెప్పారు. ఇలాంటి విషయాలలో పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. అలాగే డ్రగ్స్ బారిన పడిన వారిని గుర్తించి సెంటర్లకు పంపడం జరుగుతుందన్నారు. మంచి ఉద్దేశం కలిగి బాధితుల పక్షాన నిలవాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ విషయంలో తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఎప్పటికప్పుడు వారు వెళ్తూ వస్తున్న సమాచారం పై ఓ కన్నేసి ఉంచాలన్నారు. మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ సీఐ సత్యనారాయణ గౌడ్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పథకం దేశానికే ఆదర్శం

### - టీపీసీసీ జనరల్ సెక్రెటరీ

**సూర్య- బిక్కనూర్**

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయం కింద రైతు భరోసా పథకం కింద ఎకరానికి 6 వేల రూపాయల చొప్పున అందించడం దేశానికే ఆదర్శమని, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి రైతులతో కలిసి రైతు భరోసా సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి రైతులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ ఎడ్ల రాజారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ తాటిపాముల లింబాద్రి, పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు నరసింహారెడ్డి, మహిపాల్ రెడ్డి, రైతు విభాగపు మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, పార్టీ ప్రధాన కార్యదర్శి కోటాను స్వామి, సీనియర్ నాయకులు నీలా ఆంజనేయులు, మద్ది సూర్యకాంత్ రెడ్డి, వినోద్ గౌడ్, సాజిద్, మద్దూరి రవి, చేపూరి రాజు, నర్మాల రామచంద్రం, దుంపల మోహన్ రెడ్డి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సానుభూతిపరులు, పార్టీ సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

గమనిస్తూ ఉండాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 2015 సంవత్సరం వరకు దాదాపు 15 లక్షల మంది ఈ డ్రగ్స్ కు బానిసలు అయినట్టు రికార్డులో ప్రకారంగా చేయుచున్నది. ఈ డ్రగ్స్ నియంత్రణ కోసం కష్టపడే వారు ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిలా పనిచేయాలని , యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. డ్రగ్స్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరము డ్రగ్స్ కు దూరంగాఉందాం బంగారు తెలంగాణ సాకారం చేసుకుందాం అని తెలియజేశారు. ఇట్టి డ్రగ్స్ ర్యాలీ పోలీస్ కమీషనర్ గారు జండా ఊపి ప్రారంభించిన తదుపరి పాత కలెక్టర్ కార్యాలయం నుండి ప్రారంభమై జిల్లా ఫైర్ స్టేషన్ , రాష్ట్రపతి రోడ్డు , ఖలీల్ వాడి, రాజీవ్ గాంధీ ఆడిటరియం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ %ఋూ %కరోలినా ఛాంగ్ ఎన్.మావీ , నిజామాబాదు అదనపు పోలీస్ కమీషనర్ ( అడ్మిన్ ) బస్వా రెడ్డి, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ రసూల్ బి , ఎక్సైజ్ సూపరిండెంట్ మల్లారెడ్డి, డిప్యూటీ కమిషనర్ శ్రీ సోమిరెడ్డి, నిజామాబాదు %ఙూ్జు% రాజా వెంకట్ రెడ్డి, మరియు విద్యార్థులు, %చీజజ% క్యాడేట్స్, అంగన్వాడీ టీచర్స్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సలాబత్ పూర్ రవాణా శాఖకార్యాలయంపై ఏసీబీ దాడులు

**(మొదటి పేజీ తరువాయి)**

చెక్ పోస్ట్ పై ఆకస్మిక మెరుపు దాడి నిర్వహించారు.రవాణా శాఖకు సంబంధం లేని ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు.ఆ ఇద్దరు వ్యక్తుల చేత వాహనాలలో డబ్బులు అక్రమంగా వసూలు చేస్తున్నట్లు ఏసీబీ అధికారుల విచారణలో వెల్లడైంది. ఇంకా రవాణా శాఖ కార్యాలయంలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. ఇద్దరు అధికారులు ఉండి కూడా వారు కాసులకు కక్కుర్తి పడి, అక్రమ వసూళ్లు చేస్తున్నారు. ఇద్దరి అధికారులపై కూడా వేటు వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ రవాణా శాఖ కార్యాలయం పై నిఘా పెట్టారు. గురువారం తెల్లవారుజామున పక్క సమాచారం మేరకు ఏసిబి అధికారులు రవాణా శాఖ కార్యాలయం పై మెరుపు దాడులు చేశారు. పూర్తి సమాచారం త్వరలో వెల్లడిస్తామని ఎసిబి డిఎస్పి శేఖర్ గౌడ్ వెల్లడించారు.

## జీజీహెచ్, మెడికల్ కళాశాలలను సందర్శించిన కలెక్టర్, హెల్త్ డైరెక్టర్

**(మొదటి పేజీ తరువాయి)**

ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రసాద్ లను ఆదేశించారు. ఈ నివేదికను అనుసరిస్తూ సదుపాయాల మెరుగుదల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. ఆసుపత్రి, మెడికల్ కాలేజీల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, తమ దృష్టికి తేవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ప్రజలకు సంతృప్తికరంగా వైద్య సేవలు అందించాలని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకోవాలని సూచించారు. అన్ని విభాగాల పనితీరు మరింతగా మెరుగుపడేలా అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, వైద్య సేవల్లో జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. తాను క్రమం తప్పకుండా ఆసుపత్రిని తనిఖీ చేస్తానని, వైద్య సేవల్లో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. జీజీహెచ్ ఆధ్వర్యంలో అందిస్తున్న అధునాతన వైద్య సేవల గురించి ప్రజలకు తెలిసేలా చూడాలని, తద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు పట్ల ప్రజల్లో నమ్మకం పెంపొందుతుందని సూచించారు. వైద్య కళాశాలలో జాతీయ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, తద్వారా ఎన్ఎంసీ అనుమతుల మంజూరీలో ఇబ్బందులకు ఆస్కారం ఉండదని కలెక్టర్ సూచించారు. వైద్య విద్యార్థులు సంఖ్యకు అనుగుణంగా ప్రొఫెసర్ లు, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు, బోధనేతర సిబ్బంది ఉండాలన్నారు. ఆయా విభాగాలలో ఖాళీలు ఉంటే, వాటి వివరాలను సమర్పించాలని కళాశాల ప్రిన్సిపాల్ కు సూచించారు. వీరి వెంట డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, వైద్య విభాగాల అధిపతులు ఉన్నారు.

# వ్యసనాలకు అలవాటు పడవద్దు

## - డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పెద్దన్న వెల్లడి

**సూర్య మోర్తాడ్**

యువత, సరదాగా అలవాటు చేసుకుంటున్న అలవాట్లు కొద్దిరోజులకు వ్యసనంగా మారి వారి బంగారు జీవితాలను బుగ్గిపాలు చేసుకుంటున్నారని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పెద్దన్న అన్నారు. మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కళాశాలలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ పెద్దన్న కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. యువతరం అధిక శాతం సిగరెట్లు, గంజాయి, మద్యం, లాంటివి అలవాటు చేసుకుని వీటికి క్రమేన బానిసలై ఈ అలవాట్లను మానుకోలేక వారి నూరేళ్ల జీవితాలను చేతులారా నాశనం



చేసుకుంటున్నారని పెద్దన్న ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల మట్టుకు మేము ఎంత బోధించి, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చెప్పిన, అది కేవలం కళాశాల మట్టుకు బోధన సరిపోతుందన్నారు. అందుకే ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టి ప్రతిక్షణం కనిపెట్టుతూ ఉండాలన్నారు. లేనిపక్షంలో చెడు అలవాట్లకు బానిసలై, పిచ్చి పిచ్చి చేష్టలు చేస్తూ, కొన్ని సందర్భాల్లో విచక్షణ కోల్పోయి విచిత్రంగా ప్రవర్తిస్తున్న సంఘటనలు నిత్యం చూస్తూనే ఉన్నామని గుర్తు చేశారు. అందుకే మత్తు పదార్థాల వైపు వెళ్లకుండా మీ బంగారు భవిష్యత్తు కోసం బాటలు వేసే విధంగా ముందుకు వెళ్లాలని, యువతను కోరుకుంటున్నట్లు ప్రిన్సిపాల్ పెద్దన్న పేర్కొన్నారు. మత్తు పదార్థాల అలవాటు వల్ల ఇటు కుటుంబంతో పాటు కుటుంబ సంబంధాలు కూడా దూరమయ్యే అవకాశాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ఆంటీ డ్రగ్స్ కమిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మగ్రిపల్లి భూపతి, యాంటీ డ్రగ్స్ కమిటీ కోఆర్డినేటర్ ఎన్ రాజయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ యు. దశరథ్, డాక్టర్ బి. బ్యుల, డాక్టర్ బి. అర్చన, అధ్యాపక, అధ్యాపకేతర, సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ మహేష్‌కు

# సమ్మె నోటీస్ ఇచ్చిన ఎల్లారెడ్డి (సిఐటియు)నాయకులు

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ మహేష్‌కు మున్సిపల్ యూనియన్ (సిఐటియు) నాయకుల ఆధ్వర్యంలో వచ్చే నెల జూలై 9న దేశవ్యాప్త సమ్మెలో తాము పాల్గొంటున్నామని సమ్మె నోటీసును గురువారం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలలోని 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదన్నారు. కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుందనీ, కార్మికులు తమ హక్కులను సాధించుకోలేక తమ శక్తి నిర్వీర్యం చేయబడుతుందన్నారు. ఉద్యోగ భద్రత, ఉపాధి కోల్పోతారు, కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుందన్నారు. దేశంలోని పరిస్థితి నంతటినీ సమీక్ష చేసిన కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు 2025 మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చా యి. కానీ 2024 ఏప్రిల్ 22వ పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 నుంది మరణించడం బాధాకరం. కేంద్ర ప్రభుత్వం మే 7న "ఆపరేషన్ సింధూర్"ను నిర్వహించింది. పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ నేపథ్యంలో దేశ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని 2024 మే 20న జరగాల్సిన సమ్మెను 2025 జూలై 9కి



మార్పు చేసింది. జూలై 9న జరిగే సమ్మెను తెలంగాణ రాష్ట్రంలోను అమలు చేసి సమ్మెలో పాల్గొనాలని కార్మిక సంఘాలు నిర్ణయించాయన్నారు. చట్ట వ్యతిరేకమైన 4 లేబర్ కోడ్ల అమలును తక్షణమే రద్దు చేయాలని, స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలని, కనీస వేతనం రూ.26,000/-లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 2025 జూలై 9న జరిగే సమ్మెలో తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ కార్మికులందరూ పాల్గొంటారని తెలిపారు. పారిశ్రామిక వివాదాల చట్టం - 1947లోని సెక్షన్-22, సబ్ సెక్షన్(1)ని అనుసరించి ఈ సమ్మె నోటీస్ అందజేస్తున్నామని అన్నారు. తమ డిమాండ్లు అయినా నాలుగు లేబర్ కోడ్ అమలును రద్దు చేయాలి, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి. కాంట్రాక్ట్ విధానం రద్దుచేసి, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. 8 గంటల పని దినాన్ని అమలు చేయాలి. బోనస్, ఇఎస్ఐ చట్టాలలో వేతన సీలింగ్ పరిమితిని పెంచాలి. తెలంగాణ రాష్ట్ర 2వ పిఆర్సిలో కనీస వేతనం రూ.26,000/-లుగా నిర్ణయించాలి. మున్సిపల్ శాఖలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారి చదువు, వృత్తి, నైపుణ్యతను గుర్తించి వాటార్ వార్స్.ఎలక్ట్ ట్రిషన్ జవాన్లుగా, డ్రైవర్లుగా, శానిటరీ ఇన్స్పెక్టర్లు గా, కంప్యూటర్ ఆపరేటర్లుగా మొదటి ప్రాధా న్యత ఇచ్చి ప్రమోషన్స్ కల్పించాలి. కార్మికులు మరణిస్తే దహన సంస్కారాల ఖర్చులు నిమిత్తం రూ.30,000 లు ఇవ్వాలి. వయస్సు పైబడిన, అనారోగ్యానికి గురైన, చనిపోయిన కార్మికులు స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వాలి. స్వచ్ఛ ఆటో, ఆర్టికల్చర్, హరితహారంలో పనిచేస్తున్న కార్మికులను మున్సిపల్ కార్మికులుగా గుర్తించాలి. కొత్తగా నియమించుకున్న కార్మికులకు పాత కార్మికులతో సమానంగా రూ.16,600/-ల వేతనం చెల్లించాలి. ఆదివారాలు, పండుగల సందర్భంగా అందరికీ వర్తించేలా సెలవులు ఇవ్వాలి. మున్సిపల్ కార్మికులందరికీ డబుల్ బెడ్రూం, ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ళ స్థలాలు కేటాయించాలి. పెరుగుతున్న పట్టణ విస్తరణకు అనుగుణంగా కొత్త సిబ్బందిని నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మున్సిపల్ కార్మిక సంఘం (సిఐటియు) అధ్యక్షుడు వేంకటేష్, నాయకులు మహేందర్, విజేందర్, వేణుగౌడ్ బట్టు మహేందర్ తుపాకుల సాయిలు. డి. కిషన్ దితరులు పాల్గొన్నారు.

## మత్తు వద్దు - విద్యనే ముందు

**సూర్య మోర్తాడ్**



రేపటి భవిష్యత్తు నిర్మాణంలో భాగంగా ప్రతి ఒక్కరు విద్యా పైనే దృష్టి సారించాలని, మత్తు, విద్యార్థుల వైపు వెళ్ళకూడదని, మోర్తాడ్ ఎస్ఐ బి. విక్రమ్ అన్నారు. డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో గురువారం పోలీస్, ఎక్సైజ్, అధికారులతో పాటు ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలోనూ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవాలను నిర్వహించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు,యువకులతో, కలిసి 2 కె రన్ నిర్వహించారు. అంతేకాకుండా విద్యార్థులకు డ్రాయింగ్ తో పాటు ఎస్సే రైటింగ్, పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎస్ఐ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా డ్రగ్స్‌కు, చెడు అలవాట్లకు, దూరంగా ఉండే విధంగా విద్యార్థుల్లో చైతన్యం కలిగించడం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎస్సై విక్రం తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు, పోలీస్ శాఖ, ఎక్సైజ్ శాఖ, సిబ్బంది, పాల్గొన్నారు.

## అమిత్ షా సభను విజయవంతం చేయాలి

**సూర్య వేల్పూర్**



ఈనెల 29వ తేదీన పసుపు బోర్డు ప్రారంభోత్సవానికి నిజామాబాద్ నగరానికి విచ్చేస్తున్న అమిత్ షా సభను విజయవంత చేయాలని వేల్పూర్ మండల శాఖ బిజెపి అధ్యక్షులు బేల్దారి నవీన్ తెలిపారు. ఇందులో భాగంగా ఈరోజు పడగల్ గ్రామంలో పర్యటించి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పసుబోర్డును కేంద్ర కార్యాలయం నిజామాబాద్‌లో ఏర్పాటు చేయడం చాలా ఆనందదాయక విషయమని అన్నారు. ఇట్టి సభను విజయవంతం చేయడానికి ప్రతి గ్రామం నుండి రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షుడు బేల్దారి నవీన్ ని శాలువతో సన్మానించారు ఇటి కార్యక్రమంలో వేల్పూర్ మండలం బిజెపి నాయకులు మండల ప్రధాన కార్యదర్శి లాబి శెట్టి భానుచందర్,బద్దం సురేష్,అంగు రమేష్,నాగరాజు,బూత్ అధ్య క్షులు రఘు,ప్రవీణ్,రాజేందర్,మోహన్,ఆనంద్,బాలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెచ్ఐవి రహిత మండలంగా చేర్చిదిద్దాలి

**- మండల వైద్యాధికారి హెమిమా**

**సూర్య-బిక్కనూర్**



హెచ్ఐవి రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ వైద్య ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని మండల వైద్యాధికారి హేమీమా చెప్పారు. గురువారం మండలంలోని బస్వాపూర్ గ్రామంలో రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ ఇంటర్గ్రేటెడ్ ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు హెచ్ బి, బిపి, షుగర్ వైద్య పరీక్షలను నిర్వహించారు. హెచ్ఐవి నిర్ధారణ కొరకు రక్త నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ అధికారులు, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఏఎన్ఎం యాదమ్మ, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పలకలు,ప్యాడ్లను పంపిణీ చేసిన పూర్వ విద్యార్థులు

**సూర్య బోధన్ రూరల్**



సాలురా జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 2003-04వ సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు వారు చదువుకున్న పాఠశాలపై ప్రేమతో ఒకటవ తరగతి నుండి మూడో తరగతి వరకు విద్యార్థులకు పలకలను, నాలుగవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులకు ఎగ్జామ్ పాయలను పంపిణీ చేశారు. పూర్వ విద్యార్థులు చేసిన పనికి ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

**- ఎంఈఓ అమర్ సింగ్**

**సూర్య నిజాంసాగర్**



తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మహమ్మద్ నగర్ మండల విద్యాశాఖ అధికారి అమర్ సింగ్ అన్నారు. గురువారం మండలంలోని కొనతాండ ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు తల్లిదండ్రులు సహకరించాలన్నారు.ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన కొనసాగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో పాఠశాల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలు, పాఠశాలలో సదుపాయాల గురించి వివరించారు. పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సవాయిసింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ, విద్యార్థుల తల్లిదండ్రులు, తాండ పెద్దలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**సూర్య వేల్పూర్**



లక్కోర గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో బాలకిషన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంచాయతీ సెక్రటరీ విజయ్‌కి సూచనలు ఇస్తూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిబంధనలు చేయించాలని తెలియజేశారు. వర్షాకాలం సమీపించడంతో ఇళ్ల నిర్మాణం తొందరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. బేస్మెంట్ లెవల్‌కు పూర్తి చేసిన వారికి లక్ష రూపాయల నగదు ఖాతాలో జమ చేయడం జరిగిందని పనులు త్వరితగతిన పూర్తి చేసుకున్న వారికి ప్రతి సోమవారం వారి వారి ఖాతాలోకి నగదు చెమ చేయడం జరుగుతుందని అన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**- టి యు సి ఐ రాష్ట్ర నాయకులు రమేష్**

**సూర్య రాజంపేట**




తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలు గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉండటంపై తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో టి యు సి ఐ రాష్ట్ర నాయకులు ఆర్ రమేష్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట వందలాది మంది కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. గ్రామ పంచాయతీ వర్కర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి జీవనం తీవ్రంగా దెబ్బతింటుందని వారు ఆరోపించారు. రమేష్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న వర్కర్లు రోజూ కష్టపడి మురికి పనులు చేస్తూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు తమ సేవలు అందిస్తున్నారని, అలాంటి వారి జీతాలను పెండింగ్‌లో ఉంచడం అన్యాయం అని పేర్కొన్నారు. "జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలను 15,600, 19,500, 22,500 రూపాయలుగా మూడు వర్గాలుగా పెంచాలని, అలాగే జీవో నెంబర్ 51ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం" అని రమేష్ స్పష్టం చేశారు.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12,769 గ్రామపంచాయతీలు ఉన్నాయి. అందులో 5400 మంది మాత్రమే ప్రభుత్వం వద్ద నమోదు కాగా, అసలు గణాంకాలు ప్రకారం 13 వేల మందికి పైగా వర్కర్లు ఉన్నారని, ప్రభుత్వం వాటిని గుర్తించి అధికారికంగా జీతాలు చెల్లించాలన్నారు. ప్రతి నెలా కార్మికుల ఖాతాల్లోకి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు జమ చేయాలని, శానిటేషన్ పనులు చేస్తున్న కార్మికులకు మాసం మాసం అవసరమైన శానిటేషన్ సామగ్రి ఇవ్వాలని సూచించారు. ఇది కేవలం జీతాల సమస్య మాత్రమే కాదు, వారి జీవితాలతో నడిచే సమస్య. పెరిగిన దినసరి ఖర్చులు, వస్తువుల ధరల మధ్య జీవనోపాధి కష్టంగా మారింది. అందుకే వీరికి ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించి, పర్మినెంట్ చేయాలి. ఇన్సూరెన్స్, గ్రాట్యుటీ, డ్యూటీ లాంటి కార్మిక హక్కులను అమలు చేయాలి" అని రమేష్ విన్నవించారు.జిల్లాలోని పంచాయతీరాజ్ శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఈ సమస్యను అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని వెంటనే స్పందించాలని, లేకపోతే తాము రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళన కార్యక్రమాలకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. అదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం గ్రామ పంచాయతీ కార్మికుల సంఖ్యను పెంచాలని కూడా వారు కోరారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు కేవలం పారిశుధ్యం మాత్రమే కాదు, చాలా ఇతర బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నారని, వారి సేవలను గుర్తించి ప్రభుత్వం గౌరవించాల్సిన సమయం వచ్చిందని టి యు సి ఐ నాయకులు పేర్కొన్నారు. "రాష్ట్రంలో అవినీతితో నిండిన కొన్ని శాఖలకు నిధులు సరఫరా చేస్తూ, గ్రామ పంచాయతీలలో వాస్తవంగా పనిచేసే కార్మికుల జీతాలను వెనక్కి పెడతారా?" అని వారు ప్రశ్నించారు.ఈ సందర్భంగా పలువురు వర్కర్లు కూడా తమ అనుభవాలను పంచుకున్నారు. ఓ మహిళా కార్మికురాలు మాట్లాడుతూ, "మేము కుటుంబం నడిపించుకోవడానికి కూడా అప్పుల మీదే జీవిస్తున్నాం. పెండింగ్ జీతాలతో బతుకే నరకంగా మారింది. పిల్లల చదువు, ఆరోగ్యం అన్నీ ఇబ్బందుల్లో పడుతున్నాయి" అన్నారు.కార్మికుల ఆవేదనను ప్రభుత్వం గమనించి, వెంటనే చర్యలు తీసుకుంటే తప్ప రైతు ఉద్యమాల తరహాలో గ్రామ పంచాయతీ కార్మికుల ఉద్యమాలు రాష్ట్రాన్ని కుదిపేస్తాయని స్పష్టం చేశారు. కార్మికుల సంఘాలు ఇప్పటికే అన్ని జిల్లాలలో సమన్వయ సమావేశాలు ఏర్పా టు చేసి, తహసీల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు, కలెక్టరేట్ ముట్టడికి సిద్ధంగా ఉన్నాయ ని పేర్కొన్నారు.ఈ డిమాండ్లతో టి యు సి ఐ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీలు కలిసి ప్రభుత్వానికి 15 రోజుల గడువు విధించాయి. ఈ వ్యవధి లో గా ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు తీసుకోకపోతే, అసెంబ్లీ ముట్టడి సహా ప్రభుత్వ కార్యాలయాల ముందు నిర వధిక దీక్షలకు దిగుతామని హెచ్చరిం చారు. 2024-25 ఆర్థిక సంవత్సరా నికి సంబంధించి బడ్జెట్‌లో గ్రామ పంచాయతీ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు.వాస్తవానికి, గ్రామ పంచాయతీ ఉద్యోగులు గ్రామీణ భారత్ రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వారికి తగిన గౌరవం, జీతభత్యాలు ఇవ్వకుండా వదిలి పెట్టడం అన్యాయం అని పౌరసమాజం వ్యాఖ్యానిస్తోంది. ప్రభుత్వ పాలకులు ఈ సమస్యను రాజకీయంగా కాక, మానవతా దృక్పథంతో చూసి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి. ఇది కేవలం డిమాండ్ మాత్రమే కాదు, గ్రామీణ ప్రజల మనోభావాలకు ఇచ్చే గౌరవం కూడా.ఇలాంటి సంక్షోభ పరిస్థితులలో వేతనాలు ఇవ్వకుండా గ్రామాల్లో పని చేయమని నిర్బంధించడం, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచే చర్యగా భావిస్తున్నామని, రైతు, కార్మిక ఉద్యమాలను అణిచివేసే ప్రయత్నాలు ప్రజల చేతుల్లోకి అధికారాన్ని పోగొడతాయని రాష్ట్ర నాయకులు హెచ్చరిస్తున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లాలోని పలు మండలాల గ్రామ పంచాయతీ కార్మికులు, మహిళా వర్కర్లు, యువత, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొ న్నారు. చివరగా వారు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి తమ డిమాండ్లు వివరిస్తూ తక్షణ స్పందన కోరారు.

## రైతు బిడ్డకు పిహెచ్డి డాక్టరేట్ పట్టా

**-మట్టిలో మాణిక్యం ఈ హరీష్**

**సూర్య,లింగంపేట్**



రైతు బిడ్డ మట్టిలో మాణిక్యం తలారి హరీష్ కు ఆచార్య పమ్మి పవన్ కుమార్ చేతుల మీదుగా తెలుగు విభాగం నుండి బుధవారం పీహెచ్డీ పట్టా అందుకున్నారు. కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామా నికి చెందిన రైతు తలారి రాములు,సత్యవ్వ రెండవ కుమారుడు తలారి హరీష్ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో కథా సాహితి ప్రచురిత పాతికేళ్ల కథాసాహిత్యం సామాజికంశాల పరిశీలన అనే అంశంపై ఐదు సంవత్సరాల పిహెచ్డి పూర్తి చేశారు.హైదరాబాద్ లోని కేంద్రీయ విశ్వవిద్యాలయంలో తెలుగు విభాగం నుండి డాక్టరేట్ పట్టా పొందారు. హరీష్ సెలవుల్లో గ్రామానికి వస్తే తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటు వ్యవసాయ పనుల్లో తండ్రికి సహాయం చేసేవాడని వీరిది సామాన్య వ్యవసాయ కుటుంబమని గ్రామస్తులు తెలిపారు.కృషి ఉంటే మనుషులు రుషులవుతారు మహా పురుషులు అవుతారు అనే నానుడిని నిజం చేశాడు ఈ హరీష్,ఆయనను కేంద్రీయ విద్యాలయ ప్రొఫెసర్లు,గ్రామస్తులు పలువురు అభినందించారు.

## మత్తు పదార్థాల రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**సూర్య రెంజల్**



మత్తు పదార్థాల రహిత సమాజాన్ని నిర్మించడం కోసం ప్రతి ఒక్కరూ భాగ్య స్వాములు కావాలని ఎస్సై చంద్రమోహన్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి వాటిపై అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. డ్రగ్స్ మహమ్మారి వల్ల ఎన్నో కుటుంబాలు వీధి పాలన పడుతున్నయ న్నారు. నేటితరం యువతి,యువకులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండాలని, వాటిని నిర్మూలన చేసేందుకై సమాచారాన్ని పోలీసు శాఖకు తెలిపినట్లయితే, వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుం దన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుతూ తమ లక్ష్యాలను చేరాలన్నారు. డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలకు, జలసాలకు అలవాటు పడవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎఐసిసి కార్యదర్శికి స్వాగతం పలికిన జిల్లా నాయకులు

**సూర్య- బిక్కనూర్**



ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ మురుగన్ తొలిసారిగా జిల్లాకు వచ్చిన సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి లు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనం తరం విశ్వనాథన్ మురుగన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు దేశానికే ఆదర్శంగా నిలుస్తాయని, వచ్చే ఎన్నికల నాటికి దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు భీమ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, సీనియర్ న్యాయవాదులు నందా రమేష్, దేవరాజు గౌడ్ పాల్గొన్నారు

## పడగల్ లో పరామర్శించిన మల్లికార్జున్ రెడ్డి

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పడగల గ్రామంలో గత పది రోజుల క్రితం బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు చిన్న గంగాధర్ మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ మల్లికార్జున్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. బిజెపిలో మంచి నాయకున్ని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బేల్దారి నవీన్, మండల ప్రధాన కార్యదర్శి భానుచందర్, బద్దం సురేష్, అనుగు రమేష్, నాగరాజు, బూత్ అధ్యక్షులు రఘు, ప్రవీణ్, రాజేందర్, మోహన్, ఆనంద్, బాలు కార్యకర్తలు ఉన్నారు.

## పాఠశాలలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు

**సూర్య -బాన్సువాడరూరల్**



బాన్సువాడ మండలంకోనాపూర్ గ్రామములోని జిల్లాపరిషత్ పాఠశాలలో విద్యార్థులసౌకర్యార్థం మంచినీటి వాటర్ ప్లాంట్ ను దాతలు సహకారంతో గురువారం ఏర్పాటు చేశారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటుతో విద్యార్థులకు మంచి నీటి సమస్యలుతీరాయి.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్, ఉపాధ్యాయులు అంజయ్య, ఉపాధ్యాయ బృందం. కృషితో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగింది. నిజామాబాద్ ప్రతిభ హాస్పిటల్ డాక్టర్ మోతిలాల్ తనవంతు సహాయంగా 10.000 రూపాయలు,హన్మాజీ పేట్ మాజీ ఎంపీటీసీ సభ్యులు సుధాకర్ రెడ్డి 10.000రూపాయలు అందజే శారు. వాటర్ ప్లాంటుకు 35 వేల పైగా ఖర్చుకాగా, మిగతా నగదును గ్రామమాజీ సర్పంచ్ వెంకటరమణ రావు దేశ్ ముఖ్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు శేఖర్ లు అందించారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకరి ంచిన దాతలకు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియ జేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుశేఖర్,పాఠశాల చైర్మన్ విట్టవ్వ, మాజీ సర్పంచ్ వెంకటరమణ రావు దేశ్ ముఖ్. హన్మాజీ పేట్ మాజీ ఎంపీటీసీ సభ్యులు సుధాకర్ రెడ్డి,అంజగౌడ్. ఉపాధ్యాయులు.అంజయ్య, నబి,రమేష్, నర్సింగ్ రావు, శివ ప్రసాద్,ప్రేమ్,కిరణ్,సౌజన్య,సుజాత,రాణి, అనిత, శేహ,శ్రీనివాస్, చందర్,వీరేశం, విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది



**సూర్య- బిక్కనూర్**

రాష్ట్రంలో న్యాయవాదుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ మురుగన్ చెప్పారు. గురువారం జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద రమేష్ జిల్లాకు తొలిసారిగా వచ్చిన విశ్వనాథన్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సమస్యలపై నంద రమేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, ప్రైవేటు ఉద్యోగ సంఘ జిల్లా అధ్యక్షుడు వెంకన్నగారి బాగారెడ్డి, జిల్లా కిసాన్ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు దేవరాజు గౌడ్ ఉన్నారు

# వర్షాకాలం సందర్భంగా విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి తస్మాత్ జాగ్రత్త

**- ఎస్ ఈ శ్రవణ్ కుమార్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

విద్యుత్ వినియోగదారులు, ముఖ్యంగా రైతులు విద్యుత్ ప్రమాదాల పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని శ్రీ శ్రావణ్ కుమార్ గారు సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్– కామారెడ్డి స్పష్టం చేశారు . గురువారం సూర్య దినపత్రికతో మాట్లాడుతూ రైతులు , వినియోగదారులు సొంతంగా విద్యుత్ కు సంబంధించిన పనులు ఎట్టి పరిస్థితిల్లో చేయకూడదని వివరించారు.కంటికి కనపడని విద్యుత్ పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు . ప్రతి వైర్లలో కరెంట్ ప్రసారం అవుతుందన్న అవగాహనతో మెలగాలని అన్నారు . తెగిపడిన, వేలాడుతున్న, వదులుగా మరియు తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదు, ప్రమాదకరంగా ఉన్నటువంటివి గమనించిన వెంటనే సంబందిత విద్యుత్ సిబ్బందికి TGNPDCL టోల్ ఫ్రీ నం.1912 ద్వారా తెలియచేయగలరు. ఇండ్లలో బట్టలు ఆరవేసే జి.ఐ దండెము/ వైర్ల వలన విద్యుత్ వైర్ల లో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, కనుక ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని , తద్వారా విద్యుత్ ప్రసారం కాకుండా విద్యుత్ ప్రమాదాలను నియంత్రించవచన్నారు.అలాగే ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. కనుక స్థంభం నుండి విద్యుత్ సరఫరా అయ్యే వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెంలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.పశువుల యాజమానులు మేతకు తీసుకువెళ్ళినప్పుడు కరెంట్ ట్రాన్స్ఫార్మర్లు , స్థంబాలు దగ్గరికి వెళ్లకుండా కాపరి వాళ్ళు జాగ్రత్త వహించాలని కోరారు . ఒక వేళా కరెంట్ వైర్లు కింద పడి ఉంటె కాపరి వాళ్ళు గమనించి పశువులను వాటిని తాకకుండా అప్రమత్తం చేయాలనీ కోరుతున్నామన్నారు .



ఇంటి వైరింగ్ కు సరైన ఎర్తింగ్ చేయండి మరియు నాణ్యమైన ప్లగ్గులు మరియు సెల్ ఫోన్ చార్జర్లను ఉపయోగించండి.సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడం వలన షాక్ కు గురై చనిపోతున్నారు. దయచేసి చార్జింగ్ బంద్ చేసి మాట్లాడవలసిందిగా వినియోగదా రులను కోరడమైనది.ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్ కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమా దం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు. షాక్ కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వాడడమే సరియైన పరిష్కారం.వినియోగదారుల గృహాలలోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల , నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు/మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణా లు (ఎర్తింగ్) పాటించక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని అన్నారు.ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం నాణ్యతలేని వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు. వ్యవ సాయ పంపుసెట్లను మరియు స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయి. ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు, జి.ఐ. పైపులు మరియు ఫుట్ వాల్వు తాకడం అత్యంత ప్రమాదకరం. ఎర్తింగ్ అనేది చాలా సులభంగా చేసుకోవచ్చు.రైతులు, వినియోగదారులు స్వయం గా చిన్న మరియు పెద్ద కరెంట్ పనులను సొంత ంగా చేసుకొని నిండు ప్రాణాలు కోల్పుతున్నారని, చాల బాధాకరమని , అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యుత్ కంచె ల వలన రైతులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయి . కావున రైతులు అప్రమతంగా ఉండాలని , ఎవరైనా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని కోరుతున్నాము . విద్యుత్ కంచె ఏర్పాటు చేయడం చట్ట రీత్యా నేరం అని ఆయా రైతులకు తెలుపగలరు.విద్యుత్ సిబ్బంది చేయదగిన పనులు అనగా, ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అధికారంగా ఫ్యూజులు మార్చడం, రిపేరుచే యడం, ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం మరియు కాలిన తీగలను సరి చేయడం ప్రమాదకరం. వ్యవసాయ మోటార్లకు మరియు గృహాలలో నాణ్యత గల,అతుకులు (joints ) లేని సర్వీసు వైరును మాత్రమే ఉపయోగించండి.గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇంజనీర్ , సెక్షన్ ఆఫీసర్ గార్లను సంప్రదించి వారి సేవలను పొందండి. ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన TGNPDCL టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సంప్రదించాలని కోరారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**- టి యు సి ఐ రాష్ట్ర నాయకులు రమేష్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్నటువంటి గ్రామ పంచాయతీ వర్కర్ల జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా టి యు సి ఐ రాష్ట్ర నాయకులు ఆర్ రమేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వర్కర్ల జీవో నెంబర్ 60 ప్రకారం జీతాలు పెంచి పెండింగ్ వేతనాలు ఇవ్వాలని గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల జీతాలు ఇవ్వాలని జీవో నెంబర్ 51 రద్దు చేయాలని వారు డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి 12,769 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్నరు. కానీ ప్రభుత్వం దగ్గర నమోదైనది 5400 మంది




నమోదు కాని సుమారు 13 వేల మంది ఉన్నారు వారి సమస్యలపై సమగ్రంగా చర్చించి భవిష్యత్తు ఆందోళనలకు దారి తీయకుండా ఉండాలి అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం 15,600, 19500, 2250 చొప్పున మూడు కేటగిరీలుగా జీతాలు పెంచాలని 51వ జీవోలు రద్దు చేయాలని రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలలో కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల అకౌంట్లో జీతాలు వేయాలని వారు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఇన్సూరెన్స్ గ్రాటివిటీ డ్యూటీ చట్టాలు అమలు చేయాలని కార్మికుల సంఖ్యను పెంచాలని మురికి పనులు చేస్తున్న వర్కర్లకు ప్రతినెల శానిటేషన్ వస్తువులు ఇవ్వాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని జిల్లా పంచాయతీరాజ్ శాఖ వారిని వారు డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జయ ప్రకాష్ గ్రామపంచాయ వర్కర్లు కే రాజు, కే రమేష్, ఆర్ నరసింహులు, సిహెచ్ గంగరాజు ,పి రాజు, శ్యామల ,ఓ రాజు ,లింగం తదితరులు పాల్గొన్నారు.

# సాహస కృత్యాలు చేసిన విద్యార్థులు ఈ అవార్డుకు దరఖాస్తులు ఆహ్వానం

**-టెంజింగ్ నార్గే నేషనల్ అడ్వెంచర్-2024 అవార్డు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని యువతీ యువకులకు తెలియజేయునది ఏమనగా సాహస రంగంలో పాల్గొన్న వ్యక్తుల విజయాలను గుర్తించడానికి యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ద్వారా "టెంజింగ్ నార్గే నేషనల్ అడ్వెంచర్ అవార్డు" (TNNAA) అనే జాతీయ సాహస అవార్డులను 2024 ఎంపిక కొరకు ఆన్ లైన్ లో పోర్టల్ https://awards.gov.in/ ద్వారా దరకాస్తులు కోరియున్నారు.ముఖ్యంగా ఈ అవార్డులు భూమిపై సాహస యాత్రలకు, సముద్రంలో మరియు ఆకాశంలో చేసే సాహసయాత్రలకు ఒక్కొక్కరికి ఒక అవార్డును ప్రదానం చేస్తారు. అదనంగా, సాహస రంగంలో "జీవితకాల సాధన" కు కూడా ఈ అవార్డును ఇవ్వడానికి నిబంధన చేయబడింది.కావున కామారెడ్డి జిల్లాలోని యువతీ యువకులు పైన తెలిపిన సాహస క్రుత్యాలలో విజయం సాదించినవారు "టెంజింగ్ నార్గే నేషనల్ అడ్వెంచర్ అవార్డు" (TNNAA) 2024 కోసం నామినేషన్లను ఈ నెల జూన్ 30, 2025 వరకు కామన్ అవార్డ్స్ పోర్టల్ https://awards.gov.in/ ద్వారా దరఖాస్తు చేసుకోగలరు. మంత్రిత్వ శాఖలో ఆఫ్లైన్ మోడ్ ద్వారా స్వీకరించిన దరఖాస్తులు తిరస్కరించబడతాయి. ఈ అవార్డు కొరకు దరకాస్తు చేసే అభ్యర్థులు గత మూడు సంవత్సరాలుగా అంటే 2022, 2023 మరియు 2024 సంవత్సరాల్లో సాదించిన సాహస కృత్యాలు గురించి మాత్రమే దరఖాస్తు చేసుకోవలసిందిగా (2022, 2023 మరియు 2024 సంవత్సరాల్లో సాదించిన సాహస కృత్యాలు మాత్రమే పరిగణలోకి తీసుకోబడతాయి) అని జిల్లా యువజన మరియు క్రీడల శాఖా అధికారి కే. యాస్.జగన్నాథన్ గారు ఒక ప్రకటనలో తెలిపారు.

# వాసవి విద్యార్థిని అభినందించిన కలెక్టర్

**సూర్య -బాన్సువాడ రూరల్**




మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే ధ్రుష్పరిణామాలు, వాటి నిర్మూలన వల్ల కలిగే ప్రయోజనాల పై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో డివిజన్ ప్రథమ బహుమతి సాధించిన బాన్సువాడ వాసవి హైస్కూల్ విద్యార్థినిఖిల్ గౌడ్ ను కలెక్టర్ అభినందించారు. బాన్సువాడ పట్టణంలోని వాసవి స్కూలు 10వ తరగతి విద్యార్థి నిఖిల్ గౌడ్ కు గురువారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రథమ బహుమతి అందజేశారు. మాదకద్రవ్యాలపై విద్యార్థి మాట్లాడిన తీరును ఉపాధ్యాయులు ఆయనకు వివరించడంతో విద్యార్థిని ఆయనప్రశంసించారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి అందుకున్న విద్యార్థి నిఖిల్ గౌడ్ కు వాసవి హస్కూల్ సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా వారు విద్యార్థి ప్రతిభను ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

# కారు బోల్తా... పలువురికి గాయాలు

**సూర్య రెంజల్**



మండలంలోని సాటపూర్ శివారు లోని బైపాస్ రోడ్ లో కారు అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన చోటు చేసుకుంది. స్థానిక సమాచారం మేరకు వివరాల్లోకి వెళితే బుధవారం రాత్రి సమయంలో సాటపూర్ లో ఫంక్షన్ హాల్ లో ఫంక్షన్కు వచ్చి తిరిగి వెళుతున్న సమయంలో కారు అదుపుతప్పి బోల్తా పడి పలువురికి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన వారిని, సాటపూర్ లోని ఫంక్షన్ ముగించుకొని తిరిగి వెళుతున్న సమయంలో డ్రైవర్ అదుపు తప్పిదం వలన బైపాస్ ములా మలుపు వద్ద గుంతలో పడడంతో కారులోని పలువురికి గాయాలు కాగా, ఒకరికి చేతి విరిగినట్లు స్థానికుల సమాచారం.

# ఆర్టిసి బస్సు ఢీకొని ఒకరు మృతి కేసు నమోదు చేసిన పోలీసులు

**ఆర్మూర్ సూర్య**



ఆర్టీసీ బస్ డ్రైవర్ అజాగ్రత్తగా నడిపి మోటర్ బైక్ ను ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెర్కిట్ గ్రామ శివారు 63వ నెంబర్ జాతీయ రహదారిపై గురువారం ఉదయం కరీంనగర్ వైపు నుండి ఆర్మూర్ కు వస్తున్న టీఎస్ ఆర్టీసీ బస్ డ్రైవర్ బస్సును అతి వేగంగా అజాగ్రత్తతో నడిపి వెనక నుండి మోటార్ బైక్ ను ఢీ కొట్టడంతో మామిడి మహేష్(38) అనే వ్యక్తి తలకు తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందాడు. కోటార్మోర్ గ్రామానికి చెందిన మృతుడు మామిడి మహేష్ తన భార్యను మహిళా ప్రాంగణం వద్ద దింపేసి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో మృతుని భార్య పోలీసులు సంఘటనని పరిశీలించారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# పదిమంది పేకాటరాయులను పట్టుకున్న పోలీసులు

**సూర్య.బీర్కూర్**

బీర్కూర్ మండలం లోని బైరాపూర్ గ్రామంలో 10 మంది పేకాట ఆడుతున్న నిందితులను స్థానిక పోలీసులు రైడ్ చేసి పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం డంపింగ్ యార్డ్ లో పేకాట ఆడుతునారన్న సమాచారం మేరకు పదిమంది ని పట్టుకున్నట్లు, వారి వద్ద నుండి 8300 రూపాయలు, 8 సెల్ ఫోన్లు, 7 ద్విచక్రవాహలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని నిందితులపై కేసు నమోదు చేసినట్టు స్థానిక ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినంగా శిక్షిస్తామని ఆయన తెలిపారు.

# ఏఐసీసీ కార్యదర్శిని కలిసిన జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు

**సూర్య- బిక్కనూర్**



ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథన్ మురుగన్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కుంట లింగారెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విశ్వనాథన్ మురుగన్ మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులు దేశంలో మరెక్కడా లేవని, చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీలకు డిపాజిట్లు రాకుండా చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పార్టీ నాయకులు ఉన్నారు.

# జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాధకద్రవ్యాల నిర్మూలనపై భారీ ర్యాలీ

- డ్రగ్స్ నిర్మూలనకోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి
- డ్రగ్స్ మహమ్మరిని నిర్మూలిదాం...భావితరాలకు మంచి భవిష్యత్తుని అందిద్దాం
- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

గురువారం రోజున అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేఖ దినోత్సవ అవగహణ వారోత్సవాల సందర్భముగ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యములో జిల్లా కేంద్రంలో కొత్త బస్ స్టాండ్(చర్చ్) దగ్గర నుండి కళాభారతి ఆడిటో రియం వరకు ర్యాలీ నిర్వహహించడం తదుపరి కళాభారతి ఆడిటోరియం నందు విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి మాదకద్రవ్యాల దుర్వినియోగం – అక్రమ రవాణా వంటి అంశాలపై అవగహణ కల్పించడం జరిగింది. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ...డ్రగ్స్ నిర్మూలనకోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై డ్రగ్స్ మహమ్మరిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్తు అందిద్దామని పిలుపునిచ్చారు. యువత, విద్యార్థులు స్నేహంలో బాగంగా గంజాయి లాంటి మత్తుపదార్థాలకు సరదాగా అలవాటుపడి బానిసలుగా మారుతున్నారని వారి తల్లి తండ్రులకు బయట చెప్పుకోలేని మనోవేదనకు గురిచేస్తున్నారని తెలియజేశారు. యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు నడుచుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి, యువత యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారి మాధకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై సమాజములో అందరికీ అవగాహన కల్పించి మాదక ద్రవ్యాలు సమూలంగా నిర్మూలించటలో



మరియు పోలీసువారికి తమవంతుగా సహకరించుటలో కీలక పాత్ర పోషించాలని కోరారు. దీనిలో బాగముగా మీరు ఒక అడుగు ముందుకు వేస్తే మన రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ మరియు జిల్లా యంత్రాంగం 100 అడుగులు ముందుకు వేస్తుంది అని యువతలో స్ఫూర్తి నింపారు. మీ స్నేహితులు కానీ, తెలిసిన వారు కానీ మత్తు పదార్థాలు తీసుకుంటే కచ్చితముగా పోలీస్ వారికి సమాచారం అందివ్వాలని ఇవ్వకుంటే మీరు సమాజానికి ద్రోహం చేసిన వారిగా అవుతారని తెలియజేశారు. తదుపరి అందరిచే ప్రతిజ్ఞ చేపించడం జరిగింది.- గంజాయి లాంటి మత్తుపదార్థాలకు సంబందించిన సమాచారాన్ని నేషనల్/తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908/14446 కి లేదా డయల్ 100 లేదా వారి పరిధిలో ఉన్న పోలీస్ వారికి సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ IAS, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి Dr.CH. VRR. వరప్రసాద్, సీనియర్ సివిల్ జడ్జ్ టి. నాగరని, అదనపు కలెక్టర్ విక్రమ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి. హనుమంత రావ్, కామారెడ్డి ASP చైతన్య రెడ్డి IPS, చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సి. ప్రమీల, విద్య శాఖ అధికారి రాజు, కామారెడ్డి RDO వీణ పోలీసు మరియు వివిధ శాఖల అధికారులు మరియు సిబ్బంది, కళాశాలల ప్రిన్సిపల్స్, విద్యార్థిని విద్యార్థులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు. ప్రతిజ్ఞ స్వీకారం ఇలా చేశారు."నేను మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీలక భాగ్యస్వామి అవుతా నని, డ్రగ్స్ వాడటం వలన కలిగే దుష్పరిమానాల గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండి నాతోపాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మిన, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తానని, డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తానని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను." ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ ఎ ఎస్పీ చైతన్య రెడ్డి., సిఐలు ఎస్ఐలు ఏఎస్ఐలు పోలీసులు ఆశా వర్కర్ సిబ్బంది యువకులు, విద్యార్థులు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డ్రగ్ రహిత సమాజమే లక్ష్యంగా సంకల్పం చేద్దాం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈరోజు స్థానిక నిజామాబాద్ కలెక్టర్ గ్రౌండ్ నుండి న్యూ అంబేద్కర్ భవన్ వరకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలిని గౌరవ కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్య ఐపీఎస్ మరియు ట్రైని ఐఎఎస్ కరో లీనా చాంగ్ ఎన్. మావి జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ సాయి చైతన్య మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో అందరూ క్రియాశీల భాగస్వామ్యం కావాలని మాదకద్రవ్యాలు వాడటం వలన కలిగే దుష్పరిణామాల గురించి సంపూర్ణ అవగాహన కలిగించాల్సిన అవసరం ఉందని సమాజంలో ఏ ఒక్కరూ కూడా డ్రగ్స్ బారిన పడకుండా కృషి చేయాలని కోరారు డ్రగ్స్ అమ్మకం కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం సంకల్పించిందని ఈ సందర్భంగా తెలిపారు



మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా స్వచ్ఛంద సంస్థలు విద్యార్థిని విద్యార్థులు సమాజంలో ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయడానికి అవగాహన కల్పించే విధంగా పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి ర్యాలీలో పాల్గొన్న అందరితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ బసవ రెడ్డి,ఎక్సైజ్ డిపార్ట్మెంట్ డిప్యూటీ కమిషనర్ సోమ రెడ్డి, నిజామాబాద్ ఏసిపి ఎస్ హెచ్ ఓ,పోలీసులు సిబ్బంది, ఐసిడిఎస్ సిడిపిఓ, సూపర్వైజర్లు ఐ సి పి ఎస్, చైల్డ్ హెల్ప్ లైన్ డి హెచ్ ఈ డబ్ల్యు, సిబ్బంది వివిధ కళాశాల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం న్యూ అంబేద్కర్ భవన్లో మాదకద్రవ్యాల వినియోగ నిరోధం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కొట్లాదిమంది మాదకద్రవ్యాల వినియోగ దుర్గతలతో బాధపడుతున్నారు అని మాదకద్రవ్యాలు దుర్వినియోగం యొక్క దుష్ప్రభావాల గురించి ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశమని తాత్కాలిక ఆనందం కొరకు వాస్తవ పరిస్థితుల నుంచి తప్పించుకోవడానికి డ్రగ్స్ నీ ఒక వ్యసనంగా తీసుకుంటున్నారని ఈనాటి యువతరాన్ని దారి మళ్లించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదకద్రవ్యాల వినియోగం తీవ్రమైనది ఇవి ధూమపానం మద్యపానం వంటి వ్యసనాల కన్నా తీవ్రమైన ప్రభావాన్ని కలిగిస్తుందని తెలిపారు ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి, జిల్లా విద్యాధికారి అశోక్ కుమార్, డా.రవితేజ డా.కేశ వులు డా.విశాల్ డి సి పి ఓ చైతన్యకుమార్, కోఆర్డినేటర్ వసీం, నదీమ్ CSI కళాశాల , గిరిరాజ్ డిగ్రీ కళాశాల విద్యార్థులు, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ గర్ల్స్, నిశిత డిగ్రీ కాలేజ్, పోలీసు మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

### మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ర్యాలీ

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం మోతే గ్రామంలో ఉన్నత పాఠశాలలో వేల్పూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించడం జరిగింది. గ్రామంలో ప్రధాన కూడళ్లలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహిస్తూ మాదకద్రవ్యాల నివారణపై నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. తదానంతరము పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ ఎస్సై సంజీవ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అంతేకాకుండా ఎవరైనా వాటికి బానిసగా మారినట్లయితే వారిని గుర్తించి పోలీసువారికి తెలియజేయాలని సూచించారు. మత్తు పానీయాలైన పొగాకు, గుట్కా, గంజాయి, డ్రగ్స్, మరియు ఆల్కహాల్ కు బానిస అయితే జీవి తం తిరిగి చేతుల్లో తెచ్చుకోవడం చాలా కష్టమవుతుందని, అందువల్ల వాటికి విద్యార్థులు, యువత ప్రజ లు దూరంగా ఉండాలని వారు కోరారు. మైనర్ విద్యార్థులు వాహనాలు నడిపితే అమాయకులైన వారి తల్లిదండ్రులకు శిక్ష పడుతుంది అన్నా రు. కాబట్టి మైనర్లు వాహనాల నడపరాదనీ సూచించా రు. పాఠశాల ప్రధా నోపాధ్యాయులు వైద్య గణేష్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు యు వత దూరంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా వేల్పూరు ఎస్సై సంజీవ్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి వి నరసింహారావు, ఉపాధ్యాయులు, కృష్ణవేణి, మంచే గణేష్, మహేందర్, రత్నయ్య, మంచిర్యా ల సురేష్ పాల్గొన్నారు.



## మెరుగైన సేవలు కొరకే హొంగార్డులకు ఉన్ని జాకెట్ల పంపిణీ

- ఎస్పీ నర్సింహారెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రాష్ట్రవ్యాప్తంగా హొంగార్డుల కోసం హొంగార్డుల విభాగం అడిషనల్ డీజీపీ స్వాతి లక్రా, పర్యవేక్షణలో రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీలో భాగంగా కామారెడ్డి జిల్లాలో కూడా ఉన్ని జాకెట్లు పంపిణీ చేయడం జరుగుతోందని ఈ నేపథ్యంలో, జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ కే. నరసింహారెడ్డి కామారెడ్డి జిల్లా లోని హొంగార్డులకు ఉన్ని జాకెట్లు మరియు రెయిన్‌కోట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ – "జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హొంగార్డులు మెరుగైన సేవలు క్రమశిక్షణ మరియు పారదర్శకతతో విధుల్లో పాల్గొనాలని ఆయన కోరారు . ప్రజల్లో పోలీస్ శాఖ విలువలను ప్రతిబింబించేలా పనిచేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ (హొంగార్డ్స్) N. కృష్ణ మరియు హొంగార్డ్ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

**సూర్య- నవీపేట్**



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి శుక్రవారం డ్రై ఫ్రైడే కార్యక్రమం నిర్వహించాలని సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రావు అన్నారు. గురువారం ఐకెపి కార్యాలయంలో నిర్వహించిన మహిళా సమైక్య సమావేశంలో ఆయన పాల్గొని వర్షాకాలం మొదలైనందున సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి శుక్రవారం డ్రై ఫ్రైడే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళా సమైక్య గ్రామ అధ్యక్షురాలు గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, ఇంటి లోపల, పరిసరాల్లో నిలువ నీరు, చెత్తాచెదారం లేకుండా చూసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓపెన్ ప్లాట్లు, జనవాసాల మధ్య ఎక్కడైనా నీరు నిల్వ ఉన్నట్లయితే, ఆ నీటిని పారబోసి దోమలు రాకుండా చూసుకోవాలన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకరమైన విష జరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## మహిళ సంఘాలను బలోపేతం చేయాలి

-ఎంపీడీవో నరేష్

**సూర్య లింగంపేట్**



మహిళా సంఘాలను బలోపేతం చేస్తు ఆదాయ అభివృద్ధి చేయాలని లింగంపేట్ ఎంపీడీవో నరేష్ ఐకెపి సిబ్బందికి సూచించారు.గురువారం ఆయన లింగంపేట మండల సమైక్య సమావేశంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఐకెపి సిబ్బంది వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు,ఉపాధి హామీ పథకం అమలు, వ్యక్తిగత మరుగు దొడ్ల నిర్మాణాల పై చర్చించారు. మహిళా సంఘాల ఆడిట్ లను తప్పనిసరిగా నిర్వహించాలని పేర్కొన్నారు. సామాజిక అంశాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మలహరి, మండల మహిళా మహిళా సమైక్య అధ్యక్షురాలు సులోచన,ఐకెపి ఎపిఎం చామంతుల శ్రీనివాస్,సీసీలు అకౌంటెంట్ నరేందర్ గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## బీడీ స్కాలర్ షిప్ కు దరఖాస్తులు

**సూర్య భీమ్‌గల్**

బీడీ కార్మికుల పిల్లల ఉపకార వేతనాల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీడీ కార్మిక ఆసుపత్రి వైద్యుడు శ్రీకాంత్ కోరారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ బీడీ కార్మికుల పిల్లలకు అందించే ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రిమెట్రిక్ వారు ఆగస్ట్ 31 వరకు, పోస్ట్ మెట్రిక్ వారు అక్టోబర్ 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. WWW.SCHOLORSHIPS.GOV.IN వెబ్సైట్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. వివరాల కొరకు స్థానిక బీడీ కార్మిక ఆసుపత్రిలో సంప్రదించాలని కోరారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

## - ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి నియోజకవర్గం పాల్వంచ మండల కేంద్రంలో, మాచారెడ్డి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం, ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కాంగ్రెస్ కార్యకర్తలకు సమస్యలు పరిష్కరించి కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి ఉపయోగించుకోవాలి.రాష్ట్రం అప్పుల్లో ఉన్న పేదలకు ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేస్తున్నాం.కాంగ్రెస్ హామీ ఇస్తే తప్పకుండా నెరవేరుస్తుంది.రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసాం ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరయ్యాయి.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తూ ఎన్నికల్లో హామీ ఇవ్వని పథకాలు కూడా అమలు చేస్తున్నాం. 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 2 లక్షల రుణమాఫీ రైతు భరోస అందజేస్తున్నాం. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందిస్తున్నాం. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆరోగ్యశ్రీ cmrf చెక్కులను సకాలంలో అందజేస్తున్నాం.ఇవన్నీ కార్యక్రమాలు ప్రజల్లో తీసుకెళ్లి సంస్థగతంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ స్థానిక ఎన్నికల్లో అన్ని గ్రామ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందే విధంగా కృషి చేయాలి అన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక దిగుబడులు

**సూర్య బోధన్**




బోధన్ డివిజన్ పామ్ ఆయిల్ ఫామ్ సాగుకు సంబంధించి శ్రీనివాస్ క్యాంప్ చెందిన రైతు నర్సరాజు పొలంలో పామ్ ఆయిల్ కోతను నిర్వహించారు. దానిలో భాగంగా తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శరత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తూము శరత్ రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస్ క్యాంప్కి సంబంధించిన రైతు నర్సరాజు పొలంలో నాలుగు సంవత్సరాల క్రితం నుంచి ఆయిల్ ఫామ్ సాగు చేశారని, దీనికి సంబంధించి ప్రీ యూనిక్ కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో గురువారం మొదటి గెల కోసే కార్యక్రమం నిర్వహించబడినట్టు పేర్కొన్నారు. దానితోపాటు గెలను ఎలా కొయ్యాలో రైతులకు శిక్షణ కూడా నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తమను ఆహ్వానించి కోసిన గెలలను చూపించారని, రైతులు ఆయిల్ ఫామ్ సాగు బోధన్ డివిజన్లో 800 ఎకరాలు పండిస్తున్నారని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఇది ఎంతో శుభ పరిణామమని, రైతులు ప్రతిసారి వరి సాగు అని కాకుండా ఇలాంటి రకరకాల పంటలను కూడా వేసినట్లయితే రైతులకు వెసులుబాటు కూడా ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఆయిల్ ఫామ్ ఎక్కువ మొత్తం చేస్తున్నారు కాబట్టి రైతులకు లాభసాటిగా ఉంటుందన్నారు. అదేవిధంగా నాలుగో సంవత్సరం మొదటి కాపు ఎకరానికి ఒక టన్ను వస్తుంది కాబట్టి ప్రతి 15 రోజులకు ఒకసారి కోత ఉంటుందన్నారు. ప్రస్తుతం మార్కెట్ ధర 18 వేల 500 వరకు ఉంటుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. దీన్ని గమనించి రైతులు ముందుకు వచ్చి ఆయిల్ ఫామ్ సాగుకు ఆసక్తి చూపుతారని కోరుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా రైతు నరసరాజు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్ క్యాంప్ సంబంధించిన రైతులు, ఆ కంపెనీ ప్రీ యూనిక్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ బుక్ రికార్డుకెక్కిన 2 ఏళ్ల బుడతడు వియన్

### - ఈ బుడతడికి అభినందనలు తెలియజేస్తున్న ఎల్లారెడ్డి పూర ప్రముఖులు

**సూర్య ఎల్లారెడ్డి**




కొంతమంది చిన్న పిల్లలు జ్ఞాపకశక్తి, తెలివితేటల్లో పెద్దలను మించిపోతున్నారు. సరిగ్గా మాటలు రాని వయసులో ఇంటర్నెట్ మాధ్యమం, గూగుల్ తరహాలో ప్రశ్న అడగగానే టక్కున సమాధానం చెబుతూ అందర్నీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నారు అలాంటి కోవకే చెందిన ఈ బుడతడు మాటలు సరిగ పలికెందుకు రాని,బుడతడు బడిలోకూడా చేరని 2 ఏళ్ళ 3 నెలల చిన్నారి బుడతడు, తన చిట్టి చిట్టి మాటలతో, తనకున్న మేధస్సుతో భారతీయ రాష్ట్రాల రాజధానులను, 29 రాష్ట్రాలు, వాటి రాజధానుల పేర్లను కేవలం 41 సెకన్లలో టక టక సమాధానం ఇచ్చి ప్రపంచ బుక్ ఆఫ్ రికార్డులోకి ఎక్కాడు ఈ బుడతడు వియన్. వివరాల్లోకి వెళ్తే ఎల్లారెడ్డి బీజేపీ నేత, మాజీ ఎంపిపి. నక్క గంగాధర్ గారాల పట్టి అమూల్య రవి కుమార్ల కుమారుడు వియాన్. తన తెలివితేటలతో ప్రపంచ బుక్ ఆఫ్ రికార్డు ను గురువారం సొంతం చేసుకున్నాడు. ఈ అవార్డును చూచి తల్లిదండ్రులు, అమూల్య, రవికుమార్, ఈ బుడతడి తాత నక్క గంగాధర్ బిజెపి నేత మాజీ ఎంపీపీ, ఆనందాలకు హద్దు లేకుండా పోయింది చుట్టుపక్కల వారు ఎల్లారెడ్డి పుర ప్రముఖులు అభినందనలు తెలియజేస్తున్నారు.

## రైతు మహా సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య- నవీపేట్**



రైతుల అనేక పోరాటాల అనంతరం 2023 తెలంగాణ శాసన సభ ఎన్నికల సమయంలో పసుపు బోర్డును ఏర్పాటు చేస్తామని నరేంద్ర మోడీ ప్రకటించి అదే సంవత్సరం అక్టోబర్ నెలలో కేంద్ర ప్రభుత్వం గెజిట్ ఇవ్వగా, జిల్లా కేంద్రంలో గల రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం నెలవారి అద్దె ప్రతిపాదికన పసుపు బోర్డు కార్యాలయానికి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా జాతీయ పసుపు బోర్డును కేంద్ర ప్రభుత్వం 2025 జనవరి 14న ఏర్పాటు చేసింది. ఈనెల 29న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ జాతీయ పసుపు బోర్డు కార్యాలయన్ని ప్రారంభించడంతో పాటు పసుపు బోర్డు లోగోను ఆవిష్కరించనున్నారు. అనంతరం జిల్లా కేంద్రంలో గల పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన రైతు మహా సమ్మేళన భారీ బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. కాబట్టి ఈ యొక్క రైతు మహా సమ్మేళన సభను విజయవంతం చేయాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో రైతు మహా సమ్మేళనం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ద్యాగ సరిన్, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శ్రీకాంత్, బీజేవైఎం మండల అధ్యక్షులు బండారి రాజశేఖర్, గణేష్, ఆనంద్, రాము, శక్తి కేంద్ర ఇంచార్జ్ గోపాల్,సందీప్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాల భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలి

### - డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ రవీంద్ర నాయక్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి వైద్య కళాశాలలో మెడికల్ కాలేజ్ మానిటరింగ్ కమిటీ బృందం (MCMC) గురువారం రోజున పర్యవేక్షణ చేసి ప్రస్తుతం ఉంటున్న కళాశాల సౌకర్యాలను పర్యవేక్షించి అలగే నిర్మాణంలో ఉన్నా కాలేజీ బిల్డింగ్ మరియు ఎమర్జెన్సీ బిల్డింగ్, హాస్టల్స్ బిల్డింగ్లను త్వరగా పూర్తి చేసి అప్పగించాలని మానిటర్ కమెటీ సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించడం జరిగింది. తరువాత ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసి లోటుపాట్లను పభుత్వం దృష్టికి తీసుకు వెళతామని సూచించారు. ఈ ప్రక్రియ లో రవీంద్ర నాయక్ డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ & ఫ్యామిలీ వెల్ఫేర్ తెలంగాణ మరియూ జిల్లా కలెక్టర్ఆశీష్ సంగ్వాన్ కామారెడ్డి, అడిషనల్ కలెక్టర్ వి.విక్టర్ కామారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, కాలేజీ ప్రిన్సిపాల్ మరియు సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల తనిఖీ చేసిన ఎంఇఓ

**సూర్య,లింగంపేట్**




లింగంపేట్ మండలం లోని శెట్పల్లి కాంప్లెక్స్ పరిధిలోని శెట్పల్లి తండా,అయ్యప్పపల్లి, శెట్టిపల్లి పాఠశాలలను గురువారం మండల విద్యాధికారి షౌకత్ అలీ సందర్శించి తనిఖీ చేశారు.పాఠశాల రికార్డులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల నమోదు 100 శాతం ఉండాలని అలాగే యుడైస్ ప్లేస్లో విద్యార్థులను నమోదు చేయాలని విద్యార్థులు ఫేసియల్ అటెండెన్స్ తప్పని సరిగా చేయాలని అన్నారు. మధ్యాహ్న భోజన గదిని పరిశీలించి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని మధ్యాహ్న ఏజెన్సీ నిర్వాహకులకు తెలిపారు. అనంతరం విద్యార్థులతి కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.వీరి వెంట శెట్పల్లి కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయురాలు వసుధ, ప్రధానోపాధ్యాయులు శ్యామల,యశోద, సాదియా, ఉపాధ్యాయులు రాములు,సర్దార్, అనురాధ, సంతోష్, సిఆర్పి పడమటి రాజు ఉన్నారు.

## యాంటి డ్రగ్స్పై అవగాహన సదస్సు

**సూర్య మాక్లూర్**



విద్యార్థులు,యువత యాంటీ డ్రగ్స్ కీ పూర్తిగా సహకరించాలని, యాంటి డ్రగ్స్ పై అవగాహన సదస్సు మండలంలోని మాణిక్ భండార్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామంలో గంజాయి, మత్తుపదార్థాలు ఉపయోగిస్తున్న వారి వివరాలను పోలీసులకు అందజేయాలని కోరారు.మత్తు పదా ర్థాలకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్ఐ రాజశేఖర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ,ఏఎస్ఐ గంగాధర్, రమేష్ రావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువకుడు మృతి

**సూర్య, లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని ఒంటరిపల్లి గ్రామానికి చెందిన రాపర్తి శ్రీకాంత్ 21 అనే యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని లింగంపేట ఎస్సై వెంకట్రావు తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గ్రామానికి చెందిన రాపర్తి చిన్న సాయిలు భార్య అంజవ్వ,కూతురు పూజలతో కలిసి బ్రతుకు తెరువు నిమిత్తం హైదరాబాద్ వెళ్లారు.అతని కుమారుడు శ్రీకాంత్ ఇంటి వద్దనే ఉన్నాడు, గ్రామానికి చెందిన రాపర్తి రాములు కుమార్తె రాపర్తి స్వాతి,రాపర్తి శ్రీకాంత్ లు ప్రేమించుకున్నారు.ఇట్టి విషయంలో స్వాతి మామ సంతోష్ ఇక నుండి నా కోడలు స్వాతితో మాట్లాడొద్దని మాట్లాడితే చంపేస్తానని బుధవారం ఫోన్లో బెదిరించడంతో భయభ్రాంతులకు గురైన రాపర్తి శ్రీకాంత్ బుధవారం సాయంత్రం ఇంట్లోని పైపుకు నైలాన్ తాడుతో ఉరివేసుకొని మృతి చెందాడన్నారు.మృతుని తండ్రి రాపర్తి చిన్న సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామన్నారు.

## బీసీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

**సూర్య-బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక బీసీ బాలుర వసతి గృహ విద్యార్థులకు గురువారం సాయంత్రం బీసీ వెల్ఫేర్ అధికారిని సునీత దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైనందున విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతి గృహంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అలాగే విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని ఉద్దేశంతో వసతి గృహ ఆవరణలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులు క్రీడలలో రాణించాలనే ఉద్దేశంతో క్రీడలను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది గంగారాం, విద్యార్థులు ఉన్నారు.

# నెల పెన్షన్లు వస్తేనే.... బిపిఎంలదే పండగే

## - పెన్షన్లు 16 రూపాయలు కోత - ఉదయం-రాత్రి తేడా లేకుండా పంపిణీ

## - రాత్రుల్లో కూడా డబ్బు వారి వద్దే - అంతా వారి ఇష్ట రాజ్యమే

**సూర్య రెంజల్**

నెలనెలా ఆసరా పెన్షన్లు వస్తేనే... పంపిణీ సమయంలో బిపిఎంలదే పండుగే పండుగ కొనసాగుతుంది. రెంజల్ మండలంలోని ఆయా గ్రామాలలో బీపీఎంల చేతివాటం రోజురోజుకు విపరీతంగా ఇష్టారాజ్యంగా కొనసాగుతూ ఉండటంతో నిరుపేదలు పెన్షన్లు 16 రూపాయల కోతను విధిస్తూ, వారు లాభాలను గడిస్తున్నారు. ప్రభుత్వం నెలనెలా ఆసరా పెన్షన్లను నిరుపేదలకు అందిస్తూ ఉంటే, పెన్షన్ దారుల10 నుండి 16 రూపాయలను వసూలు చేస్తూ డబ్బులను పోగు చేసుకుంటున్నారు. నెలసరి పెన్షన్ ఇచ్చే సమయంలో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, వికలాంగులు సంబంధిత పోస్ట్ ఆఫీస్ బుక్కులను క్రమ పద్ధతిలో పెట్టాలంటూ పెన్షన్ దారులకు హుకుం జారీ చేస్తారు. బిపిఎంల కు



తెలిసిన మరియు సంబంధిత కుటుంబీకులతో ఇంటి దగ్గర పెన్షన్ ను అందజేస్తారు. కొంతమంది పెన్షన్ దారులకు సంబంధించిన కాలనీలో ఒకరిని నియామకం చేపట్టి, వారి ఇంటి వద్దనే పెన్షన్ దారులకు పిలిపించుకొనీ, పెన్షన్ల ను అందించేందుకు ఒప్పందం కుదుర్చుకొని ఇచ్చే సమయంలో కూడా డబ్బులను తీసుకుంటారు.

### - ఉదయం రాత్రి అని తేడా లేకుండా

ఉదయం- రాత్రి అనే తేడా లేకుండా గ్రామంలో అక్కడక్కడ ఏర్పాటు చేసుకొని పెన్షన్లను పంపిణీ చేస్తారు. అనారోగ్యాలకు గురైన కుటుంబాల వద్దకు వెళ్లి పెన్షన్లు ఇచ్చే సమయంలో కూడా డబ్బులను వసూలు చేస్తారని అపోహం ఉంది.

### - రాత్రుల్లో కూడా డబ్బు వారి వద్ద

పెన్షన్ ఉదయం నుండి సాయంత్రం వరకు ఇచ్చిన తర్వాత మిగిలిన పెన్షన్ డబ్బులను, రాత్రి సమయంలో బీపీఎంల వద్దనే ఉంచుకొని, ఉదయం నుండే తెలిసినా పెన్షన్ దారులను పిలిపించుకొని, డబ్బులను అందిస్తూ కమిషన్ ను తీసుకుంటారని లబ్ధిదారులు వాపోయారు. వీరి ముద్రలు పనిచేయని కొంతమంది పెన్షన్దారుల బుక్కులను బీపీఎంలు వసూలు చేసుకుని వారి వద్ద ఉంచుకొని పంచాయతీ కార్యదర్శి



సిబ్బందులతో బయోమెట్రిక్ ద్వారా పెన్షన్ డబ్బులను తీసుకొని, పెన్షన్ దారులకు ఇచ్చే సమయంలో సమయంలో డబ్బులు వసూలు చేస్తారని కొంతమంది లబ్ధిదారులు తెలిపారు. మండలంలోని సుమారు 17 గ్రామపంచాయతీలో మేజర్ గ్రామపంచాయతీలో సుమారు 800 నుండి 1000 మందికి లబ్ధిదారులకు పైగా పెన్షన్ దారులు ఉంటారు. సుమారు 400కు పైగా వారి వద్ద 16 నుండి 50 రూపాయల వరకు వసూలు చేస్తారని లబ్ధిదారులు వాపోయారు. ఈ లెక్కన సుమారు 16 వేల రూపాయల చొప్పున 6000 నుంచి పదివేల రూపాయల వరకు బిపిఎంలు లాభాలను పొందుతున్నారని లబ్ధిదారులు వాపోయారు. ఇప్పటికైనా పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు, బీపీఎంల పనితీరుపై ప్రత్యేకంగా చర్యలు చేపట్టాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## వితంతు పెన్షన్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలి

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని గ్రామాల్లో భర్త మరణించి వితంతు పెన్షన్ రాని మహిళలు వితంతు పెన్షన్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ అన్నారు.ప్రతి గ్రామ పంచాయతీలో ఎన్ఎంబీఎస్ పథకం కింద వితంతు మహిళలకు పెన్షన్ అందించేందుకు కొత్త దరఖాస్తులు స్వీకరించబడుతు న్నాయన్నారు.జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సూచనల మేరకు, కేవలం భర్త చనిపోయిన తర్వాత ఇప్పటివరకు పెన్షన్ రాని వితంతు మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు దరఖాస్తు ఫారం తో పాటు ఆధార్ కార్డు,రేషన్ కార్డులను జత చేయాలన్నారు. పూర్తిచేసిన దరఖాస్తు ఫారాలను గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలన్నారు. మూడు రోజుల్లోపు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు.

## బీడి కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్ ధరఖాస్తు

**సూర్య ఇందూర్:**

నిజామాబాద్ జిల్లాలోని బీడీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతన నిమిత్తం ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవాలని కార్మిక వైద్య శాల సీనియర్ ఫార్మాసిస్ట్ యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ అనుమతి పొందిన పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ,విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.1వ తరగతి నుంచి 4వ తరగతి వరకు 1,000 రూపాయలు,5 నుంచి 8 వరకు 1,500, 9 నుంచి 10 వరకు 2,000,ఇంటర్ వరకు 3,000,డిగ్రీ, ఐటీఐ, ఇతర ప్రొఫెషనల్ కోర్సులకు 6,000,బీటెక్, బీఏఎంఎస్, తదితర కోర్సులకు 25,000 రూపాయలు ఉపకార వేతనం లభిస్తుందని తెలిపారు. బీడీ పరిశ్రమలో పనిచే స్తున్న వారి పిల్లలను చదువుల్లో ప్రోత్సహించేందుకు కేంద్ర ఉపాధి మంత్రిత్వ శాఖ ఈ ఉపకార వేతనాలను అందిస్తోందని తెలిపారు.ప్రీ మెట్రిక్ ఒకటి నుండి పదవ తరగతి చదివే వారికి 31- 8 - 2025 వరకు, పోస్ట్ మెట్రిక్ 10 నుండి ప్రొఫెషనల్ డిగ్రీ చదివే వారికి 31- 10 - 2025 వరకు ఆన్లైన్ లో ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్లైన్ పోర్టల్ Scholarship.gov.in/Application form. @nsp.gov.in Help line No! 0120-66195405 040 29561297 కు సంప్రదించాలని కోరారు.ప్రభుత్వం 2025-26 విద్యాసంవత్సరానికి అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోందని ఆయన పేర్కొన్నారు.విద్యార్థి తల్లి లేదా తండ్రికి పీఎఫ్ ఐడీ కార్డు ,విద్యార్థి పేరిట బ్యాంకు ఖాతా,గత సంవత్సరం చదివి, పాసైన మార్కుల మెమో,2025లో తీసుకున్న ఆదాయ ధ్రువీకరణ పత్రం,కుటుంబ ఆదాయం నెలకు రూ. 10 వేల లోపు ఉన్న సర్టిఫికెట్ ను https://scholarship.gov.inవెబ్ సైట్లో సంబంధిత వివరాలు నమోదు చేసి దరఖాస్తు చేయాలని సూచించారు. సప్లిమెంటరీ పరీక్షల్లో పదో తరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారు, దూరవిద్య అభ్యసించిన వారు అనర్హులు అని తెలిపారు.

## అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక అవగాహన వారోత్సవాలు

**సూర్య బాల్కొండ**

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేకంగా వారోత్సవాలు భాగంగా ఈనెల20 నుండి 26 వరకు మిషన్ పరివర్తన , నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని బాల్కొండల మండల ఎస్సై నరేష్, మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ పుర ప్రముఖులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందంవిద్యార్థిని విద్యార్థులు,ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని బాల్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నిర్వహించడం జరిగింది. మాదకద్రవ్యాలకు బానిస కావొద్దు మాదకద్రవ్యాలు ఆరోగ్యాన్ని మాత్రమే పాడు చేయవు అవి మీ సామర్థ్యాన్ని నశింపజేస్తాయి .మాదకద్రవ్యాల పై విద్యార్థులకు మరియు యువకులకు మండలం నందు అవగాహన కార్యక్రమాలు చేపట్టి పాఠశాలల్లో , కళాశాలలో మాదకద్రవ్యాలపై వాటి వినియోగం ప్రభావం దుష్ఫలితాలు విరివిగా ప్రచారం చేయడం జరిగిందని యువత మాదకద్రవ్యాలకు లోను కాకుండా చూసే బాధ్యత ప్రతి వారిపై ఉన్నదని . మాదకద్రవ్యాలకు బానిసలైన వారికి ఎవరైనా బాధితులు ఉన్నట్లయితే వారికి సూచనలు సలహాలు ,మందులు ఇచ్చి వారిని మత్తు నుండి దూరం చేయడానికి ప్రయత్నిస్తామనీ హాట్ స్పాట్ సెంటర్లను గుర్తించి అక్కడి నుండి మత్తు పదార్థాలు ఇతర ప్రాంతాలకు రవాణా కాకుండా చూసే బాధ్యత పోలీసులకు, ఎక్సైజ్ వారిదే కాకుండా అరికట్టాల్సిన బాధ్యత పౌరులుగా ప్రతి ఒక్కరి పై ఉందని ఈ సందర్భంగా తెలియ జేశారు. బానిసలైన వారి వివరాలను టోల్ ఫ్రీ నెంబర్ 14446 ,1098 కి సమాచారాన్ని అందిస్తే సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని డ్రగ్ రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు . "మాదకద్రవ్యాల దుర్వినియోగం - ఆరోగ్యంపై ప్రభావాలు "పోస్టర్లను ఈ సందర్భంగా విడుదల చేశారు. ప్రతి పాఠశాల , కళాశాల నందు అవగాహన కార్యక్రమాలు చేపట్టామనీ, డ్రగ్ ఫ్రీ మండలం గా తయారు చేయడంలో ప్రతి ఒక్కరూ కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో అధికారులు, , యువకులుపుర ప్రముఖులు, కళాశాల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## మాదక ద్రవ్యాలు వద్దు జీవితం ముద్దు

### - డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

'అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం - అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం' గురువారం రోజున కళాభారతిలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉపన్యాస మరియు వ్యాసరచన పోటీలలో జిల్లాస్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొంది గౌరవ జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా ప్రశంస పత్రం,మెమొంటోను అందుకున్నారు. ఉపన్యాస పోటీలలో పి. అనిల్ కుమార్ బీ.ఎస్సీ (బీఎఫ్సి తృతీయ సంవత్సరం), ఎండి తహ నసీర్ బీ.ఎస్సీ( బీ.ఎఫ్సీ తృతీయ సంవత్సరం) ప్రథమ, ద్వితీయ స్థానం సాధించారు. వ్యాసరచన పోటీలలో టి.రచన బీకాం (ద్వితీయ సంవత్సరం), ఏకే నితిన్ గౌడ్ బిఏ( ద్వితీయ సంవత్సరం), ఈ. సౌమ్య బీ.ఎస్సీ (ఎం.పీ.సీఎస్ ద్వితీయ సంవత్సరం ) ప్రథమ, ద్వితీయ స్థానం పొందినారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్,అధ్యాపకులు ప్రశంసించి అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలను తీవ్రంగా కలవర పెడుతున్న అంశాలలో మాదకద్రవ్యాల తయారీ -అక్రమ రవాణా, క్రయవిక్రియలు- వినియోగం అతి ముఖ్యమైనదని, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవితాన్ని జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్షిక సమన్వయకర్త డాక్టర్ పి. విశ్వప్రసాద్, ఎన్సిసి లెఫ్టినెంట్ డాక్టర్ ఏ.సుధాకర్, ఐక్యుఏసి సమన్వయకర్త అంకం జయప్రకాష్, ఇంచార్జ్ పిడి డాక్టర్ జి. శ్రీనివాసరావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శారద, డాక్టర్. రాజ్ గంభీర్, చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం

### - జడ్జి టీఎస్పీ భార్గవి

**సూర్య- బాన్సువాడ రూరల్**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బాన్సువాడ మండల న్యాయ సేవ సంస్థ చైర్మన్ బాన్సువాడ సివిల్ కోర్ట్ జడ్జి టి.ఎస్.పి భార్గవి ఆధ్వర్యంలో బాన్సువాడలో గురువారంర్యాలీనిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి భార్గవి మాట్లాడుతూ యువత పెడదారి పట్టకుండా మాదకద్రవ్యాలకు దూరంగాఉండాలని సూచించారు. గంజాయి ఆల్కహాల్ సిగరెట్, బీడీ,గుట్కా జార్ద, పాన్ మసాలా వంటివి తీసుకోవడంవల్ల క్యాన్సర్స్ వచ్చేప్రమాదం ఉందని వాటికి దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలోఏజిపిలక్ష్మీనారాయణమూర్తి,న్యాయవాదులు మోహన్ రెడ్డి, భూషణ్ రెడ్డి, రమాకాంత్, అయ్యల ఆనంద్, అజీమ్,అర్షద్,ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారి, కోర్ట్, ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను దేశంలోనే రోల్ మోడల్ గా తీర్చిదిద్దారు

**-ఏఐసిసి కార్యదర్శి విష్ణునాథన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మాచారెడ్డి మండల కేంద్రం లోని బాలాజీ ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఏఐసీసీ సెక్రటరీ విష్ణు నాథన్. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్ అబ్జర్వేర్ లు. కత్తి వెంకటస్వామి. సత్యనారాయణ గౌడ్. వేణుగోపాల్ యాదవ్ లు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం. 9 రోజుల్లో 9,000 కోట్లు రైతు భరోసా అందించి రికార్డు సాధించిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం. ఇల్లు లేని నిరుపేదలకు నియోజకవర్గానికి 3500 ఇంద్రమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం. పెద్దలు తినే సన్న బియ్యం పేదలకు అందించి వారికి కడుపు నింపుతున్న ప్రభుత్వం. బిజెపి వాళ్లు కేంద్ర ప్రభుత్వం సన్నబియ్యం అందిస్తుందని అబద్ధపు ప్రచారం చేస్తున్నారు బిజెపి అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు చెప్పాలన్నారు. ఈరోజు బీజేపీ రాష్టానికి చేసిందేమీ లేదు. ప్రజలను రెచ్చగొట్టి అధికారం లోకి రావాలని చుస్తుంది తప్ప ప్రజలకోసం



పనిచేయడం లేదు. చిన్న చిన్న గొడవలు పక్కన పెట్టీ రాబోయే స్థానిక ఎన్నికల్లో కొత్త పాత నాయకులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్ళాలి. ఇన్ని రోజులు కార్యకర్తలు మన గెలుపు కోసం కష్టపడ్డారు ఇప్పుడు వారి రుణం తీర్చుకోవడానికి సమయం ఆసన్నమైంది వారికోసం పనిచేసి వారిని గెలిపించి నాయకులు గా తీర్చిదిద్దుతాం అన్నారు. అందరూ పార్టీ సమావేశాలు తప్పకుండా రావాలి ఏఐసీసీ ఆదేశాలు మేరకు గ్రామ,మండల,బ్లాక్ కమిటీలు ఏర్పాటుకు అందరూ సహకరించాలికార్యకర్తలకు బాధ్యతలు,పదవులు ఇవ్వడమే మా లక్ష్యం, భూ భారతీ ద్వారా రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నాము. Kcr డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో కమిషన్లు తిన్నారు. అన్నారు.
లిఏఐసీసీ సెక్రెటరీ విశ్వనాధం మాట్లాడుతూలి.... ఈరోజు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన నిర్వహించి దేశానికే ఆదర్శంగా నిలిచింది. మోడీ గుజరాత్ రాష్ట్రం దేశము లోనే రోల్ మోడల్ గా చేస్తా అన్నారు. చేయలేదు. యంత్రాంగం లో జరిగే తప్పులను సరిచేస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి. చిన్న చిన్న గొడవలకు వివాదాలు చేస్తే పార్టీ నుండి సస్పెండ్ చేస్తాము. కార్యకర్తలు ఐక్యంగా ఉంటే అందరికీ పదవులు ఇచ్చే విధంగా కృషి చేస్తాం. మన వాళ్ళు వేరే వాళ్ళు అనే తేడా లేకుండా ప్రతి పేదవాడికి ఇల్లు అందిస్తాం. ఇల్లు నిర్మాణ పనులను బట్టి నిధులు మంజూరు అవుతాయి. పార్టీ లేకుంటే కండువా లేకుంటే మనకు అవకాశం ఇచ్చేది ఎవరు. రాబోయే ఎన్నికల్లో పార్టీ బలంగా నిలబడాలంటే ముందుగా మన ప్రభుత్వం అధికారంలో ఉండాలి. కావున మనలో మనం కలిసి ఉండాలి. పాత కొత్త అనే తేడా ఉండకూడదు. పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత మనపైన ఉంది. ఎవరైతే కింది స్థాయిలో పార్టీ జెండా మోసి బలోపేతానికి పనిచేశారో వారిని గుర్తించి వారికి పదవులు ఇస్తాం. క్రమశిక్షణ కలిగిన వారికే పార్టీ పదవులు వస్తాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుబంధ సంఘాల ప్రెసిడెంట్లు మండల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి లు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం పై రైతుల ఆవేదన

**- విద్యుత్ స్తంభాలు, తీగల పడ్డ అధికారుల దృష్టి మాత్రం పడలేదు**

**నాలుగు రోజులు కాదు... 40 రోజుల నుండి విద్యుత్ అధికారులకు మొరపెట్టుకున్న రైతులు.**

**సూర్య ఎల్లారెడ్డి**

నాలుగు రోజులు కాదు 40 రోజులుగా స్తంభం విరిగిపోయి పడి ఉన్నా పట్టించుకోని విద్యుత్ అధికారులు తీరు తో ఆవేదన చెందుతున్నారు ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్ పరిధిలో రైతుల పరిస్థితి దారుణంగా మారుతోంది. మాచాపూర్ పరిధిలోగల బెస్త సాయిలు అనే రైతు కౌలుకు తీసుకున్న పొలంలో సుమారు నెలకు పైగా విరిగిపడి ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఇప్పటికీ మరమ్మతు చేయని విద్యుత్ అధికారులపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత 40 రోజుల క్రితం కురిసిన గాలివానలో విద్యుత్ స్తంభం విరిగిపడి తీగలన్నీ పొలంమధ్యలో పడి ఉన్నాయి. రైతులు వారం ,వారం అధికారులను ఫోన్ చేస్తూ విజ్ఞప్తులు చేసినా సరే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సరైన స్పందన ఇవ్వడం లేదన్నారు. అచ్చయ్యపల్లి నివాసి రైతు బెస్త సాయిలు చెబుతూ కన్నీటితో తన బాధను ఇలా పెళ్లగక్కాడు. వరి పంటకు నారుమడి, విత్తనాలు వేసే సమయమైపోయింది... విద్యుత్ లేక పోవడంతో బోర్ నీళ్లు లేవు. పంట సాగు అసాధ్యమైంది. తుకం కూడా వేయలేని దుస్థితి వచ్చింది, విద్యుత్ అధికారులకు చెప్పినా, వాళ్ల నుంచి చూస్తాం, పంపిస్తాం, రేపు చేస్తాం, తర్వాత చేస్తాం, అనే బూటకపు మాటలే అంటున్నారని రైతులు అన్నారు. విద్యుత్ శాఖ అధికారుల అజాగ్రత్త తీరుతో ఒక్క రైతు సాయిలు మాత్రమే కాకుండా గ్రామంలోని ఇతర రైతులు కూడా భవిష్యత్ పంటలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొలంలో విచ్చలవిడిగా పడి ఉన్న విద్యుత్ తీగలు ఎప్పుడైనా ప్రమాదానికి దారి తీయవచ్చనే భయంతో గ్రామస్తులు రాత్రిళ్లు భయంతో గడుపుతున్నారు.
, విద్యుత్ పైఅధికారులు తక్షణం స్పందించి విరిగిన విద్యుత్ స్తంభాన్ని మార్చి విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని కోరుతున్నారు. ప్రజా ప్రాతినిధులు, అధికారులు స్పందించి సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

## మెరుగైన సేవలు కొరకే హెూంగార్డులకు ఉన్ని జాకెట్ల పంపిణీ

**- ఎఎస్పీ నర్సింహారెడ్డి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రాష్ట్రవ్యాప్తంగా హెూంగార్డుల కోసం హెూంగార్డుల విభాగం అడిషనల్ డీజీపీ స్వాతి లక్రా, పర్యవేక్షణలో రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీలో భాగం గా కామారెడ్డి జిల్లాలో కూడా ఉన్ని జాకెట్లు పంపిణీ చేయడం జరుగుతోందని ఈ నేపథ్యంలో, జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ కే. నరసింహారెడ్డి కామా రెడ్డి జిల్లా లోని హెూంగార్డులకు ఉన్ని జాకెట్లు మరియు రెయిన్‌కోట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ – “జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులు మెరుగైన సేవలు క్రమశిక్షణ మరియు పారదర్శకతతో విధుల్లో పాల్గొనాలని ఆయన కోరారు . ప్రజల్లో పోలీస్ శాఖ విలువలను ప్రతిబింబించేలా పనిచేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ (హెూంగార్డ్స్) N. కృష్ణ మరియు హెూంగార్డ్ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

**సూర్య- నవీపేట్**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించాలని సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రావు అన్నారు. గురువారం ఐకెపి కార్యాలయంలో నిర్వహించిన మహిళా సమైక్య సమావేశంలో ఆయన పాల్గొని వర్షాకాలం మొదలైనందున సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళా సమైక్య గ్రామ అధ్యక్షురాలు గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, ఇంటి లోపల, పరిసరాల్లో నిలువ నీరు, చెత్తాచెదారం లేకుండా చూసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓపెన్ ప్లాట్లు, జనవాసాల మధ్య ఎక్కడైనా నీరు నిల్వ ఉన్నట్లయితే, ఆ నీటిని పారబోసి దోమలు రాకుండా చూసుకోవాలన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకరమైన విష జరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## ఏఐసీసీ కార్యదర్శిని కలిసిన జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు

**సూర్య- బిక్కనూర్**

ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథన్ మురు గన్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కుంట లింగారెడ్డి గురు వారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విశ్వనాథన్ మురుగన్ మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీ చేప ట్టిన అభివృద్ధి పనులు దేశంలో మరెక్కడా లేవని, చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీల కు డిపాజిట్లు రాకుండా చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పార్టీ నాయకులు ఉన్నారు.



## మత్తు పదార్థాలతో జీవితాలను చిత్తు చేసుకోవద్దు

**-ఎస్సై మహేష్**

**సూర్య,భీమ్‌గల్**

యువత మత్తు పదార్థాల తో జీవితాలను చిత్తు చేసుకోవద్దని భీమ్‌గల్ ఎస్సై జీ.మహేష్ అన్నా రు. భీమ్‌గల్ మండ ల పోలీస్ శాఖ ఆధ్వర్యం లో, ఎక్సైజ్ శాఖ సహకారంతో అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినో త్సవం సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో ఉదయం 6 గంటలకు పట్టణంలో 5K రన్ జరగగా, అందులో 105 మంది యువత ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇందులో భాగంగా, లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు ప్రత్యేక ర్యాలీ నిర్వహించి మత్తు పదార్థాల వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం కలిగించారు. అనంతరం పట్టణంలో ఓ ప్రవేట్ ఫంక్షన్ హాల్లో విద్యార్థులకు మత్తు ,మదక ద్రవ్య పదార్థాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనారోగ్య పరిణామాల గురించి విస్తృతంగా అవగాహన కల్పించారు. గంజాయి, డ్రగ్స్, కల్తీ మద్యం వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు – మానసిక స్థితి దెబ్బతినడం, చదు వుపై ఆసక్తి తగ్గిపోవడం, కుటుంబ సంబంధాలు చెడిపోవడం, నేర మార్గం లోకి వెళ్లిపోవడం వంటి అంశాలను సుదీర్ఘంగా వివరించారు. యువత మత్తుకు బలి కాకుండా తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సి.ఐ వేణు మాధవ్,ఎంపిడిఓ సంతోష్ కుమార్,మండల విద్యాధికారి స్వామి,మండల వైద్యాధికారి అజయ్ పవర్, ఐసిడిఎస్ బృందం, ఉపాధ్యాయ వర్గం, విద్యార్థులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎస్సీ విద్యార్థినులకు స్పాట్ అడ్మిషన్స్

**సూర్య మాక్లూర్**

మండలంలోని దాస్ నగర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న ఎస్సీ డిగ్రీ అభ్యర్థుల సీట్లకు ఆసక్తి గల విద్యార్థినులు నేరుగా కళాశాలలో అడ్మిషన్ పొందవచ్చని కళాశాల ప్రిన్సిపాల్ లావణ్య ఒక్క ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 7995010688,9703399752 సంప్రదించాలన్నారు.

## అధికారిని దూషించిన వ్యక్తిపై కేసు నమోదు చేసిన ఎస్ఐ బొజ్జ మహేష్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డిమండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఇన్‌చార్జ్ ఎంపీడీవో అతినారపు ప్రకాష్ , ఈ నెల 25న తన కార్యాలయంలో విధుల్లో ఉండగా, లింగంపేట మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన బేగరి సాయిలు కళ్యాణలక్ష్మి పథకం కోసం వివాహ ధ్రువీకరణ పత్రంపై గెజిటెడ్ సంతకం కోసం ఆయనను కలిశాడు. ధృవపత్రాలను పరిశీలించిన ఇంచార్జ్ ఎంపీడీవో అతినారపు ప్రకాష్ , అవి సరిగా ఉన్నాయో లేదో తన సిబ్బంది పరిశీలించాకే సంతకం చేస్తానని తెలిపారు బేగరి సాయిలు అనుచితంగా ప్రవర్తించి, అసభ్య పదజాలంతో ఇంచార్జ్ఎంపీడీవోను దూషించినట్లు పత్రాలు సరిగా లేనందున సంతకం చేయలేనని స్పష్టం చేసిన ప్రకాష్ ని సాయిలు అడ్డగించి విధులకు ఆటంకం కలిగించినట్టు ఇంచార్జ్ ఎంపీడీవో ప్రకాష్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు ఎంపీడీవో ఫిర్యాదు ఆధారంగా సాయిలుపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపారు.

## మహిళ సంఘాలను బలోపేతం చేయాలి

**-ఎంపీడీవో నరేష్**

**సూర్య,లింగంపేట్**

మహిళా సంఘాలను బలోపే తం చేస్తు ఆదాయ అభివృద్ధి చేయాలని లింగంపేట్ ఎంపీ డీవో నరేష్ ఐకెపి సిబ్బందికి సూచించారు. గురువారం ఆయన లింగంపేట మండల సమైక్య సమావేశంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఐకెపి సిబ్బంది వన మహెూత్సవం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు,ఉపాధి హామీ పథకం అమలు, వ్యక్తిగత మరుగు దొడ్ల నిర్మాణాల పై చర్చించారు. మహిళా సంఘాల ఆడిట్ లను తప్పనిసరిగా నిర్వహించాలని పేర్కొన్నారు. సామాజిక అంశాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మలహరి, మండల మహిళా మహిళా సమైక్య అధ్యక్షురాలు సులోచన,ఐకెపి ఎపిఎం చామంతుల శ్రీనివాస్,సీసీలు అకౌంటెంట్ నరేందర్ గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## వాసవి విద్యార్థిని అభినందించిన కలెక్టర్

**సూర్య -బాన్సువాడ రూరల్**

మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే ధ్రుష్పరిణామాలు, వాటి నిర్మూలన వల్ల కలిగే ప్రయోజనాల పై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో డివిజన్ ప్రథమ బహుమతి సాధించిన బాన్సువాడ వాసవి హైస్కూల్ విద్యార్థినిఖిల్ గౌడ్ ను కలెక్టర్ అభినందించారు. బాన్సు వాడ పట్టణంలోని వాసవి స్కూలు 10వ తరగతి విద్యార్థి నిఖిల్ గౌడ్ కు గురువారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రథమ బహుమతి అందజేశారు.